# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 24 మే 2023


## పెద్దముడియంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర



పెద్దముడియం, మే 23 ప్రభాతవార్త

యువగళం యాత్ర పెద్దముడియం మండలం సుద్దమల గ్రామా సరి హద్దులోని రాత్రి 9.45 గంటలకు చేరుకున్నారు. ఆయనకు స్వాగతం పలకడానికి జమ్మలమడుగు టిడిపి ఇన్‌చార్జి భూపేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శివనాగిరెడ్డి , మాజీ ఎమ్మెల్సీ నారాయణ రెడ్డిలు పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, జమ్మాపురం రమణారెడ్డి, జమ్మలమడుగు మండల అధ్యక్షులు నాగేశ్వర రెడ్డి తదితరులు గజమాల వేసి స్వాగతం పలికి ఆయనతో పాటు నియోజకవర్గంలోని ప్రజలు వేలాది మంది పాల్గొన్నారు. భారీ బందోబస్తు మధ్య యువగళం పాదయాత్ర కొనసాగుతంది.

## బావిలో పడి తల్లి కుమార్తె మృతి

గోపవరం,మే 23 ప్రభాతవార్త;



తల్లి కుమార్తెల మృత దేహాలు

మండలంలోని రచాయిపేట గ్రామ పంచాయితీ చెన్నవరం దళితవారంలో తల్లి కుమార్తెలు బావిలో పడి బుదవారం మృతి చెందారు.తల్లి మంజులా (35) కుమార్తె మాదవి(5)లు బావిలో పడి ఆత్మహత్య చేసుకొన్నారు.విషయం తెలుసుకొన్న ఎస్ఐ చంద్రశేఖర్ సంఘటనా స్దలానికి చేరుకొన్నారు.అదే విదంగా అగ్ని మాపక సిబ్బంది,ఆగ్రామ కార్యదరి ్శ నిఖిత ప్రమాద స్దలానికి చేరుకోని విషయాన్ని పరిశీలించారు.అయితే ఇందుకు సంబందించిన పూర్తి వివరాలకోసం ప్రత్యేక దృష్టి పెట్టామని,ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబిస్తామని కూడా ఆయన తెలిపారు.కాగా అగ్ని మాపక శాఖాదికారి వెంకటసుబ్బయ్య ఆద్వర్యంలో నీటి లోపలి మృత దేహాలను వెలికి తీసారు.

# పట్టాల పేరుతో చెరువు తట్టు భూమి స్వాహా..

### - సర్వత్రా విమర్శలు - రూ.కోట్ల విలువ చేసే భూములు

ఓబులవారిపల్లె, మే 23, ప్రభాతవార్త:

కడప-చెన్నై ప్రధాన రహదారి ముక్కవారిపల్లె పంచాయతీలో ఉన్న విద్యుత్తు సబ్ స్టేషన్ ఎదురుగా సర్వే నెంబర్ 1085 పూర్తి విస్తీర్ణం 4.85 ఎకరాల భూమిని ఆదివారం నుంచి సోమవారం వరకు కొందరు వ్యక్తులు మాకు పట్టాలున్నాయని రెవెన్యూ అధికారులు అనుమతులిచ్చారంటూ చెరువుతట్టు పోరంబోకు భూములను యంత్రాలతో చదును చేసి స్వాహాకు యత్నిస్తున్నట్లు పలువురు ప్రతిపక్ష నాయకులు, సీపీఎం, సీపై నాయకులు ప్రశ్నిస్తున్నారు. అది ముక్కవారిపల్లి పంచాయతీలోని చెరువుతట్టు భూమి అని అందరికీ తెలుసు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా కంప చెట్లు, ముళ్లపొదలతో కూడిన ఈ భూమి ఉండేది. అందులో కొంత మంది వ్యక్తులు దళితులకు ఇంటి స్థలాల కోసం గత 20 సంవత్సరాల క్రితం పట్టాలు ఇచ్చినా అక్కడ ఇళ్లు కట్టుకునేందుకు వెళ్తే రెవెన్యూ అధికారులు ఆ గ్రామానికి చెందిన కొంత మంది అగ్రవర్ణాల వారు అది చెరువు తట్టు అని ఎవరూ ఇళ్లు కట్టుకోరాదని అడ్డు చెప్పారు. అయితే ఎప్పుడూ లేని పట్టాలు ప్రస్తుతం ఇప్పుడు పట్టాలున్నాయంటూ భూ భాం రిఎల్ ఎస్టేట్‌కు రెక్కలు రావడం అక్కడ స్థలాలకు గిరాకీ పెరడంతో రెవెన్యూ అధికారులను రాజకీయ పరపతి అండదండలతో వారిని ఒప్పించి ఏం మాయ చేశారో తెలియదని వాటికి రికార్డులు ఉన్నాయని గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంలో ఆంతర్యమేమిటని వారు విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా కోట్ల రూపాయల విలువ గల భూమి కబ్జా చేస్తుంటే రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లు ఉండడం, అధికార పార్టీలకు తలొగ్గినట్లు పలు విమర్శలు గుప్పిస్తున్నాయి. అన్ని విధాలా కొన్ని సంవత్సరాలుగా పట్టీ పట్టనట్లు భూముల వ్యవహారం ప్రస్తుతం భూములను పట్టించుకొని యమ దర్జాగా రాజకీయ అండదండలు ఉండడంతో కబ్జాలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇలాంటి భూములను పట్టాల రూపంలో అధికారులతో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకొని భూములను ఆక్రమిస్తున్నారని ఆరోపణలు మెండుగాఉన్నాయి. ఇలాంటి ప్రభుత్వ భూములు కోట్ల రూపాయల విలువ చేసే వాటిని ఆక్రమిస్తుంటే ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతోందని పలువురు ఆర్థిక విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా రాజకీయ అండదండలున్నా ఏమైనా చేయవచ్చని విమర్శలున్నాయి. భూమి ఆక్రమణపై తహసీల్దార్ పీర్‌మున్నీని వివరణ కోరగా వారికి వన్‌బి, అడంగల్, రికార్డులు ఉండడంతో పాత కాలం డి ఫారం ఇచ్చారని ఆర్ఎస్ఆర్ రికార్డులు లేవన్నారు. వన్-బి రికార్డులున్నాయని పలుమార్లు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం తమ సమస్యలు తెలపడంతో వారు నూతనంగా బదిలీపై వెళ్లిన జేసీ ఫర్హాన్ అహ్మద్ ఖాన్ భూములు చదును చేసుకోవాలని అనుమతులు ఇవ్వడంతో మేము కూడా పనులు చేసుకోవడానికి అంగీకరించామని ఆమె తెలిపారు.



## శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష్యం

### ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు, మే 23 ప్రభాతవార్తః

తాగు, సాగునీటి సమస్య శాశ్వత ప్రాతిపదికన పరిష్క రించాలనే లక్ష్యంతో నిర్మిస్తున్న మూడు ప్రాజెక్టులను తెదేపా నేతలు కోర్టులో కేసులు వేయడం దుర్మార్గమని రాజ ంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, పీలేరు శాసన సభ్యులు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆరోపిం చారు. ఎన్ని ఇబ్బందులు వచ్చిని ప్రభుత్వం తరఫున న్యాయ పోరాటం చేసి త్వరలోనే ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేస్తా మని పేర్కొన్నారు. తంభళ్లంపల్లె వద్ద రెండు టీఎంసీలు, నిమ్మనపల్లె సమీపంలో ఒక టీఎంసీ, ఆవులుపల్లె ప్రాజెక్టు మూడన్నర టీఎంసీల కెపాసిటీతో ప్రాజెక్టుల నిర్మాణం వేగం గా జరుగుతోందన్నారు. నియోజకవర్గంలో జగనన్న కాలనీ లో భాగంగా 24వేల ఇళ్లు మంజూరు చేసినట్లు ఎంపీ తెలి పారు. ఇప్పటికే పీలేరులో 100 రోడ్లు నిర్మించారు. మరో 60 రోడ్లు నిర్మాణం త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. అభివద్ది సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తున్నట్లు చెప్పారు. నీటి సౌకర్యం ఉంటేనే ప్రాజెక్టులు ఏర్పాటు చేయగలుగుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ముస్లీం మైనారిటీ కమిషనర్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, ఏపీఎండీసీ డైరెక్టర్ హారీ ష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి, సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా, జడ్పీటీసీ ఏటి. రత్నశేఖర్‌రెడ్డి, విద్యార్థి సంఘ నాయకులు చక్రధర్, వైసీపీ నాయకలు పెద్దిరెడ్డి ద్వారకనాధరెడ్డి, కాలనీ చిన్న, పెద్దోడన్న తదితర వైసీపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి

## వాలంటీర్లు గొప్ప సేవకులు

### - ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి




రాయచోటి టౌన్, మే 23ప్రభాతవార్త:

వాలంటీనేకతల గొప్ప సేవకులని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి మున్సిపల్ పరిధిలోని 25వ వార్డు సచివాలయ పరిధిలో జరిగిన మూడవ ఏడాది వాలంటీర్లకు వందనం - గ్రామ, వార్డు వాలంటీర్ల సేవలకు సేవామిత్ర- సేవా రత్న- సేవా వజ్ర పురస్కారాల ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ అద్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర మూడు కేటగిరిల్లో ప్రభుత్వం వరుసగా మూడవ ఏడాది అవార్డులుతో సత్కరిస్తోందన్నారు. జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. వివక్ష, అవినీతికి తావులేకుండా వాలంటీర్ల వ్యవస్థ పనిచేయాలని సూచించారు. గ్రామ, వార్డు, వాలంటీర్లు తమ పరిధిలోని కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలిచి ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందివ్వాలన్నారు.

**రాయచోటిలో ప్రశాంత వాతావరణం కల్పించిది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే:**

రాయచోటిలో ప్రశాంత వాతావరణం కల్పించింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే నని శ్రీకాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రౌడీలు, గుండాలు, మాఫియాలు, అల్లర్లు, షెటిల్ మెంట్లు, అక్రమాలును లేకుండా చేశామన్నారు. మంచితనం, సామ రస్యం, విలువలతో కూడిన పద్ధతులే కొనసాగుతాయన్నారు. మదనపల్లె పరిశీల కులు హబీబుల్లా ఖాన్, బేపారి మహమ్మద్ ఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్, ఆసీఫ్ అలీఖాన్, ఫయాజ్ అహమ్మద్, గువ్వల బుజ్జిబాబు, అన్నా సలీం, నవరంగ్ నిస్సార్ తదితర వాలంటీర్ల సేవలుపై ప్రసంగించారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచుకోవాలి

### స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 పనులు నిర్వహించాలి

### కలెక్టర్ గిరిషా పిఎస్

రాయచోటి, మే 23ప్రభాతవార్త:

గ్రామాల ఆదాయం పెరిగే విధంగా చెత్త సేకరణ జరగాలని జిల్లా కలెక్టర్ గిరిషా పిఎస్ అన్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్వచ్ఛ భారత్ మిషన్ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 జిల్లా, మండల్ స్థాయి పీర్ కమిటీ సభ్యుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గిరిషా పిఎస్ ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడుతూ....స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 పనులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మన జిల్లాలో ప్రతి గ్రామంలో అమలు చేస్తున్న పనులను ఎంపీడీఓలు, ఈఓపిఆర్ డిలు, సెక్రటరీలు క్షేత్రస్థాయిలో గ్రామాలలో పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామాలలో చేపట్టే పనులపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించడం, చెత్త సేకరణ కేంద్రానికి తరలించడం, వర్మి కంపోస్ట్ తయారీ చేసి అమ్మడం వంటి చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. గ్రామ పంచాయతీ చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో తయారయ్యే నాణ్యమైన వర్మీ కంపోస్టును స్థానిక రైతులు వినియోగించుకునేలా వారిని అవగాహన పరచాలని సూచించారు. జిల్లాలో ఉన్న పంచాయతీలలో తడి, పొడి చెత్త వేరు, వేరుగా సేకరణ, ట్రాక్టర్ ద్వారా ప్రతిరోజూ చెత్త సేకరణ జరుగుతుందా, సెగ్రిగేషన్ షెడ్ పరిశీలన, గ్రామాలలో స్వచ్ఛ సర్వేక్షణ్ వంటి వాటిపై అవగాహన కల్పించి, విజయవంతంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ధనలక్ష్మి, జడ్పీ డిప్యూటీ సీఈఓ రమణారెడ్డి, రాజంపేట, మదనపల్లి డిఎల్ డిఓలు, ఎంపీడీఓలు, ఈఓపీఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ చారిత్రాత్మకం..

### - అభివృద్ధి సోపానాలు గ్రామ, వార్డు సచివాలయాలు

### - సచివాలయాల ద్వారా ప్రజల ముంగిటకే సేవలు

సంబేపల్లె, మే 23, ప్రభాతవార్త:

సీఎం జగన్ ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ చారిత్రాత్మకంగా నిలుస్తోందని ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం సంబేపల్లె మండలం గుట్టపల్లె గ్రామంలోని అంకిరెడ్డిగారిపల్లెలో నూత నంగా ఒకే ప్రాంగణంలో నిర్మించిన గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నూతన భవనాల ప్రారంభ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి, రాష్ట్ర పోక్స్ అండ్ క్రియేటివిటీ డైరెక్టర్, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మండల వైస్ ఎంపీపీ పొత్తూరి రవీంద్ర నాయుడు, సర్పంచ్ పాల వెంకటరమణ నాయుడు, డా.కిశోర్‌రెడ్డిలతో కలిసి ముఖ్య అతిథులుగా ఎంపీ, ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్మన్‌లు పాల్గొన్నారు. తొలుత వైఎస్ఆర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ప్రజల ముం గిటకే సేవలు అందిస్తూ భరోసానిస్తోందన్నారు. సచివాలయ అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పని చేస్తున్నారన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే సచివాలయ, వాలంటరీ వ్యవస్థ రద్దు చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాయచోటి నియోజకవ ర్గంలో 73 సచివాలయాలకు గాను 60 సచివాలయాలకు భవన నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. 42 రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణలు పూర్తయ్యాయని తెలిపారు. 60 విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు గాను 28 భవన నిర్మాణాలు పూర్తి చేశామని తెలిపారు. మారుమూల నరగామాలలోని ప్రజలకు సైతం ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయ భవినంతో పాటు రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్‌క్లినిక్‌ల నిర్మాణాలు జరుగుతున్నాయ న్నారు. జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ సచివాలయ అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు చిత్తశుద్ధితో పని చేసి ప్రజల మన్ననలను పొందాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. గట్టపల్లె గ్రామ రైతు భరోసా కేంద్ర ప్రారంభంలో ఎంపీ, ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్మన్లు పాల్గొని రైతు పక్షపాతి సీఎం జగన్ అని సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను గురించి, సీఎం నవరత్నాల వల్ల అర్హులైన పేదలకు అందుతున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేశ్వరి బాయి,ఎంపీడీవో నరసింహులు, మండల జేసీఎస్ కన్వీనర్ వడ్డి వెంకటరమణారెడ్డి, గాలివీడు ఎంపీపీ జల్లా సుదర్శ న్‌రెడ్డి, కౌన్సిలర్ ఆసీఫ్ అలీ ఖాన్, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, సర్పంచ్‌లు గుది అనసూయమ్మ, మోటకట్ల అమర్‌నాథ్‌రెడ్డి, రఘునాథరెడ్డి, దండు నాగభూషన్‌రెడ్డి, నూర్ అహ్మద్, ఎంపీటీసీలు భద్రయ్య, మీసాల ఆంజనేయులు, కాకులపల్లె రమణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు బట్టా ప్రభాకర్ నాయుడు, అమీర్, రాళ్ల పల్లె రవీంద్ర నాయుడు, నాయకులు పెద్దయ్య, అన్నారెడ్డి, గొల్లపల్లె సుబ్బారెడ్డి, వసంత శ్రీనివాసులురెడ్డి, వంగిమళ్ల వేణుగోపాల్‌రెడ్డి, మోటకట్ల జేసీబీ ప్రతాప్‌రెడ్డి, శెట్టిపల్లె లక్ష్మీ కర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, మాజీ ఎంపీటీసీ శివయ్య, మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ బుల్లి వెంకటరమణ, శివారెడ్డి, రమణారెడ్డి, దుద్యాల శివారెడ్డి, పండు తదిత రులు పాల్గొన్నారు.



## బెట్టింగ్ డబ్బుల విషయమై ఘర్షణ

### - కొడవళ్లతో దాడులు - ఒకరికి తీవ్రగాయాలు

### - నాలుగు బైకులు ధ్వంసం చేసిన బాధితుని బంధువులు

### - ఇరువర్గాలపై కేసులు నమోదు



రత్నాకర్ ఇంటిపై దాడి చేయడంతో చిందరవందరగా పడిన సామాన్లు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

పులివెందుల, మే 23, ప్రభాతవార్త ః

పులివెందులలో బెట్టింగ్ డబ్బుల కోసం జరిగిన ఘర్షణలో వినోద్ అనే యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. మణి అనే వ్యక్తికి స్వల్పగాయాలయ్యాయి. వినోద్ గాయాల పాలవడంతో అతని బంధువులు దాడిచేసిన రత్నాకర్ ఇం టిపై దాడి చేసి ఇంటిలోని సామాన్లను ధ్వంసం చేయడంతో పాటు రాయల్ ఎన్‌ఫీల్డ్, స్కూటీ, మరో రెండు ద్విచక్రవాహ నాలకు అగ్నిపెట్టి ధ్వంసం చేశారు. మొత్తం నాలుగు ద్విచ క్రవాహనాలు ధ్వంసం అయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. నగరి గుట్ట ఎస్సీ కాలనీలో నివసిస్తున్న రత్నాకర్ అలియాస్ గుల్లో డు, అదే ప్రాంతంలో నివసిస్తున్న వినోద్ అనే వ్యక్తికి రూ.30వేలు ఇవ్వాల్సి ఉండగా ఆ డబ్బులు ఇవ్వాలని రత్నా కర్ ఇంటికి వెళ్లి వినోద్, అతని స్నేహితులు అడిగారు. రత్నా కర్, వినోద్‌ల మధ్య వాదనలు జరగడంతో ఇరువురు ఘర్షణ పడ్డారు. అదే సమయంలో ఇంటిలో ఉన్న రత్నాకర్ మిత్రు డు మణి కలిసి కొడవలితో వినోద్‌పై దాడి చేసి భుజంపై నరకగా వినోద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఇదే ఘటనలో మని తలకు గాయాలయ్యాయి. వినోద్‌ను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలింగా మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు. వైద్యులు సూచించడంతో అక్కడికి తీసుకువెళ్లా రు. వినోద్ బంధు, మిత్రులు రత్నాకర్ ఇంటిపై దాడిచేసి ఇంటిలో ఉన్న వస్తువులు ధ్వంసం చేయడమే కాకుండా బయట ఉన్న రత్నాకర్ ద్విచక్రవాహనానికి నిప్పు పెట్టారు. అయితే చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే పోలీసులు అక్కడికి చేరుకోవడంతో నిందితులు పరారయ్యారు. రత్నాకర్ ఇంటిపై దాడి చేసే సమయంలో అక్కడికి చేరుకున్న మొబైల్ పార్టీ పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. సంఘటనా స్థలానికి ఎస్సై హుసేన్ చేరుకుని విషయాలపై ఆరా తీశారు. అలాగే రత్నాకర్ డేని అనుచరుడు అని, డేనీ అండదండలతోనే వినోద్‌ను కొడవలితో దాడి చేసి నరికాడన్న భావంతో డేని ఇంటిని కూడా వినోద్ బంధువులు ధ్వంసం చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నిలబడి ఉన్న సిమెంట్ లారీని ఢీకొన్న మరో సిమెంట్ లారీ



రామాపురం, మే 22ప్రభాతవార్త:4

కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం చిట్లూరు పంచాయతీ ఆదర్శ పాఠశాల సమీపంలో మంగళవారం తెల్లవారుజామున జరిగినరోడ్డు ప్రమాదంలోఒ ఆగి ఉన్న సిమెంట్ లారీని మరో సిమెంట్ లారీ ఢీకొనడంతో సిమెంట్ లారీ బోల్తా పడిందని ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. య ర్రగుంట్లకు చెందిన ఎపి04 టిడబ్ల్యు 5860 నెంబర్ గల సిమెంట్ రోడ్డుతో దేవపట్లకు వెళ్తుండగా మార్గమధ్యయానికి రాగానే రామాపురం మండలం ఆదర్శ పాఠశాల సమీపంలోని లారీ నిలబెట్టి ఉండగా ఎదురు వైపున ఎర్రగుంట్ల నుంచి బెంగళూరకు వెళ్తున్న ఎపి04 యుఏ 2488 నెంబర్ గల సిమెంట్ లారీ మార్గమధ్యానికి రాగానే ఆగి ఉన్న లారీని ఢీకొంది. ఈ సంఘటనలో నిలబడి ఉన ్న సిమెంట్ లారీ బోల్తా నుజ్జునుజ్జయింది. ఢీకొన్న లారీ సైడ్‌కు వెళ్లింది. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని ప్రమాదాల గురించి పరిశీలించారు. ఈ సంఘటనలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సిమెంట్ బస్తాలు చోరీ చేసినట్లు డ్రైవర్ చంద్రశేఖర్ పనోలీసులకు చెప్పినట్లు తెలిపారు. రెండు లారీల్లో ఉన్న డ్రైవర్ క్లీనర్లకు ఎలాంటి గాయాలు లేదు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

## సీఎం జగన్‌రెడ్డి చేతకాని పాలన వల్లే విద్యుత్తు కోతలు, ఛార్జీల పెంపు


వార్త IVవ పేజీలో


## రైలు కిందపడి గుర్తు తెలియని మహిళ మృతి

రైల్వేకోడూరు రూరల్, మే 23 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని సూరపురాజుపల్లె రైల్వే బ్రిడ్జి సమీపంలో ఒక గుర్తు తెలియని మహిళ మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళ ట్రైన్‌లో నుంచి జారి పడిందా? లేక ఆత్మహత్యకు పాల్పడిందా? లేక గుర్తు తెలియని వ్యక్తులు ట్రైన్‌లో నుంచి తోచివేశారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతిచెందిన మహిళ వయస్సు 45కు పైగా ఉంటుందని, ఆత్మహత్యా లేదా హత్య అన్న కోణంలో విచారిస్తే అన్ని విషయాలు వెలుగులకి వస్తాయని సూరపురాజుపల్లె గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

## భూ కబ్జాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు


వార్త IIIవ పేజీలో


## సకాలంలో పనులు పూర్తి చేస్తే సమస్యలుండవు..

### - సబ్ కలెక్టర్ అహ్మద్‌ఖాన్

రాజంపేట, మే 23, ప్రభాతవార్త:



రాజంపేట డివిజన్‌లో ఉన్న ప్రజా, రైతు సమస్యలు సకాలంలో పనులు పూర్తి చేస్తే రెవెన్యూ పరమైన సమస్య లుండవని రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఫంక్షన్ హాలులో వీడ్కోలు సమావేశంలో అధికారులనుద్దే శించి ఆయన మాట్లాడుతూ రైతు క్షేమమే రాజ్య క్షేమమని అందువల్ల అన్నంపెట్టే ప్రజలకు రైతుల సమస్యలు ఎపనపటికప్పుడు పరిష్కరించి వారిని గౌరవించాలని ఆయన అన్నారు. ముఖ్యంగా ప్రజా సంక్షేమం, ప్రజల క్షేమం కోసం ప్రభుత్వం తరుపున మనం పనులు చేస్తున్నామని మీరు గుర్తించాలన్నారు. అందువల్ల ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను మీ వద్దకు వచ్చిన వినతి పత్రాల ద్వారా పరిస్కార మార్గాలుచూపాలన్నారు. అంతేకాకుండా ఓర్పు, సహనం, త్యాగం, న్యాయం, అన్యాయాలను నిర్దేశించి రైతులకు ఎటువంటి సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించేలా చూడాలన్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తామో అప్పుడే మనం విజయం సాధించినవారమవుతామన్నారు. అనతి కాలంలోనే జేసీగా పదోన్నతి రావడం ఎంతో సంతోషంగా ఉందని సహకరించిన ందరికి ధన్యవాదాలు తెలిఎపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామ్మోహన్, మురళీ, పీర్‌మున్నీ, డీటీలు సిద్దేశ్వరరావు, ఏవో శిరీష, ఆర్ఐలు రామ్మోహన్, సర్వేయర్లు భవానీ, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

### - రీసర్వే కార్యక్రమం వేగవంతం చేయాలి - కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి, మే 23ప్రభాతవార్త:



జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ స్పందన అర్జీలు, రీసర్వే, హౌసింగ్, గ్రామ వార్డు సచివాలయాలు సమస్యలు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర ్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 4జి మొబైల్ టవర్స్ ఏర్పాటుకు సంబందించి స్థలాల ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపాలని, జిల్లాలో ఏర్పాటు చేయనున్న 4జి టవర్స్ సంబంధించి కంబైన్డ్ సర్వ ఎంత పూర్తి చేశారు. ఎన్ని టవర్ ్స ప్రతిపాధించారు. ఎన్నిసైట్లు స్వాధీనం చేశారు. ఇంకనూ మిగిలినవి ఎన్ని, తదితర వివరాలను తహశీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో సత్యనారాయణ, రాయచోటి ఆర్డీవో రంగస్వామి, డిపివో ధనలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ ప్రసన్నకుమార్, హౌసింగ్ పీడి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## రంగసముద్రం వైసిపి సర్పంచ్ కరెంట్ షాక్‌తో మృతి



పెద్దతిప్ప సముద్రం, మే 23 ప్రభాతవార్త :

రంగసముద్రం వైసిపి సర్పంచ్ కరెంటు షాక్ తో మృతి. పెద్ద తిప్ప సముద్రం. మే 23 ప్రభాతవార్త. తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పెద్ద తిప్ప సముద్రం మండలానికి చెందిన రంగసముద్రం గ్రామపంచాయతీ వైసిపి సర్పంచ్ కొండా జగదీశ్వర్ రెడ్డి(బాబురెడ్డి) 56 స.. కరెంటు షాక్ తగిలి మృతి చెందారు. పోలీసులు కథనం మేరకు వివరాలు ఉన్నాయి పిటిఎం మండలంలోని రంగసముద్రం గ్రామం కుర్రావాండ్లపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కొండా జగదీశ్వర్ రెడ్డి. (బాబురెడ్డి) మంగళవారం నివాసముంటున్న తన సొంత ఇంటికి ఎదురుగా ఉన్న నీళ్ల సొంపులో నుంచి మిద్దెపై ఉన్న ట్యాంక్ నీళ్లు నింపేందుకు అక్కడే ఉన్న మోటర్ స్విచ్ ఆన్ చేస్తుండగా ఆ సమయంలో ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి కింద పడిపోయారు అంతలోనే కుటుంబ సభ్యులు హుటాహుటిన గాయపడ్డ సర్పంచు కొండా జగదీశ్వర్ రెడ్డి ను చికిత్స కోసం బి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో డాక్టర్లు పరీక్షించి అప్పటికే చనిపోయాడని నిర్ధారించారు. కొండా జగదీశ్వర్ రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని జరిగిన ప్రమాద ఘటనపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి విచారణ చేపట్టామని ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు.

## కొత్తపల్లి ప్రజలకు తాగునీటిని అందించాలి



ప్రొద్దుటూరు రూరల్, మే 24

ప్రభాతవార్త :

కొత్తపల్లి పంచాయితీ పరిధిలోని త్రాగునీటి పైప్లైన్ లీకేజీలు అనేక చోట వున్నాయని సరిచేసి శుభ్రమైన త్రాగు నీటిని అందించాలని ఇన్సాఫ్ ఆధ్వర్యంలో మంగళవారం సర్పంచ్ కొర్రెడ్డి శివ చంద్రారెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని అనేక చోట్ల త్రాగునీటి పైపులైను లీకులు వున్నాయని, ఆనీటిలో పందులు,కుక్కలు,పశువులు దొర్లాడుతూ ఆనీటిలో మల, మూత్ర విసర్జనలు చేయడంతో మురికి నిరుగా మారుతుందన్నారు. ఈ వాటర్ ట్యాంక్ వద్ద పైపులలు లీకేజీ వచ్చి మురికి నీరు నిలబడి పాచి పట్టి వున్నదని,ఈ నీరు త్రాగునీటి పైపులైన్లో కలిసె అవకాశం వుందని, కలుషితమై ఈ మురికి నీరు పంచాయతీ ప్రజలు త్రాగితే అనేక అంటురోగాలు కలరా, వాంతులు విరేచనాలు ప్రబలి ప్రజలు ఇబ్బందులకు గురి అవుతారన్నారు. అంతేకాకుండా పంచాయతీకి సరఫరా అయ్యే నీటి పైపులు అనేకచోట్ల లీకులు ఉన్నవని మరియు నీటిని వదులు వాల్స్ గుంతలలో నీరు నిలబడి దుర్వాసన వస్తున్నదని, ఈ విషయంపై కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ శివ చంద్ర రెడ్డిని కలిసి వెంటనే పైపులైను లీకులు మరమ్మతులు చేసి కొత్తపల్లె పంచాయతీ ప్రజలకు శుభ్రమైన మంచినీటిని అందించి ప్రజలను అనారోగ్యాలకు గురి కాకుండా చూడాలన్నారు.

## మున్సిపాల్టి ఏర్పడి 17 సంవత్సరాలు అయినా వార్డులలో సిసి రోడ్లు మురికి కాలువలు కరువు

### సిమెంట్ రోడ్లు, డ్రైనేజి కాలువలు ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ, ఐద్వా మహిళా సంఘాల డిమాండ్




బద్వేలు అర్బన్, మే 23

ప్రభాతవార్త

బద్వేల్ పట్టణంలో మార్కెట్ యార్డ్ వెనుక ఏవిఆర్ స్కూల్ దగ్గర వీధులలో స్థానిక మహిళలతో కలిసి డివైఎఫ్ఐ ఐద్వా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు వీధులలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ బద్వేల్ మున్సిపాలిటీగా ఏర్పడి దాదాపు 17 సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు వీధిలో డ్రైనేజ్ కాలువలు సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయకపోవడం దారుణమని వర్షాకాలం ఈ వీధులలో స్కూల్స్‌కు నడవాలంటే పిల్లలు వ్యాన్ వెహికల్స్ వీధిలో ఉన్నటువంటి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి కాలనీ సమస్యలు సంబంధిత మున్సిపాలిటీ కమిషనర్ కు ప్రజాప్రతినిధులకు అనేక దపాలుగా తెలియజేసినప్పటికీ వారు పట్టించు కోకపోవడం చాలా దుర్మార్గమన్నారు రాత్రి సమయంలో ఈ విధులు నడవా లంటే కంపచెట్లు పెరగడం వలన రాత్రి సమయంలో పాములు జెరులు, మండ్ర గబ్బులు లాంటి విషసర్పాలు ఉండడం వలన ప్రజలు భయపడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ చైర్మన్ బద్వేల్ ఎమ్మెల్యే. మున్సిపల్ కమిషనర్ స్పందించి ఈ వీధిలో సిమెంట్ రోడ్లు డ్రైనేజ్ కాలువలు ఏర్పాటు చేయాలన్నారు. లేని పక్షంలో వార్డులో ఉన్నటువంటి ప్రజలతో డివైఎఫ్ఐ యువజన సంఘం మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ నాయకులు గంగనపల్లి నాగార్జున, ఎస్ ప్రవీణ్ కుమార్, జీవీ రమణారెడ్డి, ఎస్కే మస్తాన్ షరీఫ్ , సిఐటియు నాయకులు నరసింహా రాజ గోపాల్ ఐద్వా మహిళా సంఘం నాయకురాలు అనంతమ్మ, బాలమ్మ ,మోక్ష మ్మ, మస్తాన్ బి, రాజి, ప్రజలు పాల్గొన్నారు.

## ఖాజీపేట అయ్యప్పస్వామి దేవస్థాన ప్రథమ వార్షికోత్సవం



ఖాజీపేట, మే 23 ప్రభాతవార్త :

కడప జిల్లా ఖాజీపేట మండలం ఖాజీపేట గ్రామం స్వస్తిశ్రీ శో భకృత్ నామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ పంచమి బుధవారం అయ్యప్ప స్వామి దేవస్థాన ప్రథమ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహిస్తామని ఆలయ అధ్యక్షులు,కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం ఐదు గంటలకు మూలమూర్తులకు అభిషేకం, ఏడు గంటలకు గణపతి పూజ, స్వస్తివాచనము, మాతృకా పూజ, పంచగవ్య, ప్రాశ్యస్తం ఎనిమిది గంటలకు రక్షాబంధనము, ప్రధాన కలశ స్థాపన 9 గంటలకు ఉత్సవమూర్తికి అభిషేకము 10 గంటలకు గణపతి హోమము, చండీ హోమము అలాగే ఉదయం 10 గంటలకు అయ్యప్ప కోలాటం తుడుమల దిన్నె వారిచే నిర్వహించబడును. 12 గంటలకు అన్నదానము సాయంత్రం 6 గంటలకు పడిపూజ కార్యక్రమం జరుగునని ఆలయ అధ్యక్షులు పివి కృష్ణారెడ్డి తెలిపారు. కోటం గురువాయ పల్లె గ్రామ ప్రజల సహకారంతో సేద్యపు వృషభ రాజములచే బండలాగు పోటీలు నిర్వహించబ డును మొదటి బహుమతి 20000 జొన్నవరం గురివి రెడ్డి కుమారుడు శివారెడ్డి రెండో బహుమతి 15000 ఇసుక బండ్ల వారి సహకారంతో మూడో బహుమతి 10000 సంగటిశ్వర్ రెడ్డి, పసల విజయభాస్కర్ రెడ్డి నాలుగో బహుమతి 5000 మనోహర్ పుల్లూరు అయిదవ బహుమతి 3000 చింతకుంట గంగాధర్ రెడ్డి కూనవారి పల్లె వారు ఇవ్వబడునని ఈ కార్యక్రమానికి మండల ప్రజలు, అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అయ్యప్ప స్వామి దేవస్థాన అధ్యక్షులు పివి కృష్ణారెడ్డి తెలిపారు.

## సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పీజి కాలేజీ ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణపై అవగాహన ర్యాలీ




కమలాపురం, మే 23,

ప్రభాతవార్త:

కళాశాల ఎన్‌సీసీ లెఫ్టినెంట్ వి . ప్ర దీ ప్ కు మా ర్ రె డ్డి నేతృత్వంలో విద్యార్థులతో వడదెబ్బ నివారణపై అవగాహన ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ ర్యాలీ కళాశాల నుంచి రైల్వే గేటు వరకు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. లెఫ్టినెంట్ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుందని అందువల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని వడదెబ్బ తగలకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందన్నారు. ముఖ్యంగా టోపీ పెట్టుకోవడం, తలకు రుమాలు చుట్టుకోవడం, ఉదయం 10 తరువాత అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని ఎక్కువగా మంచినీరు, గ్లూకోజ్, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీరు తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ విద్యార్థులకు అవగాహన



ప్రొద్దుటూరు, మే 23,

ప్రభాతవార్త:

పౌరగ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూలులో మంగళవారం నిర్వహించిన సమ్మర్ క్యాంపులో భాగంగా ప్రొద్దుటూరు అటవీశాఖ సిబ్బంది కె.రమాదేవి, బి ఈశ్వరమ్మ లు హాజరై విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు వాయుకాలుష్యం ప్లాస్టిక్ వాడకంపై నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించారు. పర్యావరణ అనుకూల అలవాట్ల ప్రాముఖ్యత గురించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విశ్రాంత తెలుగు మదితులుయం భాస్కర్ రాజు విద్యార్థులకు లక్ష్యసాధన గురుభక్తి ఆదర్శం, భారతంలో ఏకలవ్యుడు అతని జీవితం గురించి క్లుప్తంగా వివరించారు. విశ్రాంత వైమానిక దళ ఇంజనీర్ యం. వెంకట కొండయ్య గ్రామర్ బోధించారు. యోగా టీచర్ వెంకట సుబ్బమ్మ. విద్యార్థులకు యోగా తరగతులు నిర్వహించారు. చెన్ కోజ్ తేజస్ జెన్ క్వారం బోర్డ్ ఆటల పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్ మరియు హైస్కూల్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైవీయూ సహ ఆచార్యులు వసుగోవర్ధన్ రెడ్డికి సిఎస్ఆర్ నిధులు



వైవీయూ, మే 23, ప్రభాతవార్త:

యోగి వేమన విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర శాఖ సహ ఆచార్యులు డా.. పి. వసుగోవర్ధన రెడ్డి కి కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటి క్రింద రూ 2 లక్షల నిధులను హైదరాబాద్ చెందిన ప్రముఖ ఫార్మసిటికల్ కంపెనీ "డెనిస్కో కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ " మంజూరు చేసింది. ఆ సంస్థ సీఈవో డాక్టర్ కమలాకర్ నుంచి వచ్చిన లేఖను యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ చేతుల డాక్టర్ వసు గోవర్ధన్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆయనను అభినందించారు. ఈ నిధులను పరిశోధనకు వినియోగించుకోవచ్చని సదరు సంస్థ సూచించింది. భావి పరిశోధకులకు ఆరు నెలల పాటు ఫెలోషిప్ గా ఈ నిధులను వెచ్చించవచ్చని అభిప్రాయపడింది. భారతదేశం నుంచి డీఎస్టీ యువ శాస్త్రవేత్త అవార్డులు రావడం పట్ల వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుల సచివులు ఆచార్య వైపి వెంకట సుబ్బయ్య. ప్రధాన ఆచార్యులు ఆచార్య కె. కృష్ణ రెడ్డి, ఐక్యుఏసీ డైరెక్టర్ డాక్టర్ సుబ్రమణ్యాం శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్‌తో మృతి చెందిన సర్పంచ్ జగదీశ్వర్‌రెడ్డి



పెద్దతిప్ప సముద్రం, మే 23 ప్రభాతవార్త :

కర్ణాటక మద్యం స్వాధీనం వ్యక్తి అరెస్ట్. పెద్ద తిప్ప సముద్రం. మే 23 ప్రభాతవార్త. పెద్ద తిప్ప సముద్రం మండలంలోని తుమ్మరకుంట గ్రామం గంగంపల్లి క్రాస్ రోడ్డు మార్గాన మంగళవారం కర్ణాటక రాష్ట్రం ఏనుగుదల గ్రామం వైపు నుంచి తుమ్మరకుంట గ్రామానికి చెందిన బాణాల ఎర్రప్ప అనే వ్యక్తి ఒక నల్లని ప్లాస్టిక్ కవర్లో తన చేతిలో పట్టుకొని వెళుతుండగా కర్ణాటక మద్యంతోవస్తున్న ఇతను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతని వద్ద కర్ణాటక రాష్ట్రానికి చెందిన అక్రమ మద్యం 90 ఎం.ఎల్ హైవాట్స్ చీర్స్ విస్కీ 45 ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని ఇతని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు.

## మంచి మనసుతో జైత్ర సినిమాను ఆదరించండి

### - డైరెక్టర్ మల్లికార్జున తోట



కడప వైద్యవిభాగం, మే 23, ప్రభాతవార్త:

కుటుంబం మొత్తం చూడదగిన సినిమా జైత్ర అని ఈ సినిమాను చూసి ఆదరించాలని జైత్ర డైరెక్టర్ మల్లికార్జున తోట అన్నారు. స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో జైత్ర సినిమా ఈనెల 26వ తేదీ విడుదల సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒకప్పుడు సినిమా అంటే వినోదం ఉండేదని, ఇప్పుడు అలా కాదని పరిసరాలను బట్టి ప్రాంతాలను బట్టి మంచి ఏదో చెడు ఏదో తెలుసుకునే విధంగా సినిమాలను చిత్రీకరిస్తున్నామని తెలిపారు. జైత్ర అంటే విజయమని హీరో హీరోయిన్లు సన్నీ, నవీన్, రోహిణి అద్భుతంగా నటించారని సినిమా బాగా విజయవంతం అవుతుందని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో హీరో హీరోయిన్ సన్నీ, నవీన్, రోహిణి, డైరెక్టర్ హేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ రాజ్యాంగ పరంగా నడుచుకోవాలి

### సి.ఐ. నారాయణ యాదవ్



ప్రొద్దుటూరు అర్బన్, మే 24 ప్రభాతవార్త :

ప్రజలందరూ రాజ్యాంగ పరంగా నడుచుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణ యాదవ్ అన్నారు. జనవిజ్ఞాన వేదిక సమ్మర్ క్యాంప్ విద్యార్థులు జెవివి గౌరవ సలహాదారులు సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఫీల్డ్ విజిట్ లో భాగంగా సందర్శించారు.ఈ కార్యక్రమంలో సి.ఐ. నారాయణ యాదవ్ మాట్లాడుతూ పోలీసులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటారని అవసరమైన వారు ఏ క్షణంలో 100కి ఫోన్ చేసిన త్వరితగతిన స్పందిస్తామని అన్నారు. ఈరోజుల్లో ఆర్థిక నేరాల పట్ల, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. దొంగతనాలను నివారించడంలోనూ, యూవ్ టీజింగ్ నుంచి అమ్మాయిలను కాపాడడంలోనూ పోలీసులు ముందుంటారని అన్నారు.ఎవరైనా మార్ఫింగ్ ఫొటోలతో బెదిరిస్తే పోలీసుల సహాయం కోరాలని ఓటిపిలు ఎవరికి చెప్పొద్దని అన్నారు. అవసంమైన సమయంలో మహిళలు దిశ యాప్ ను ఉపయోగించాలని చెప్పారు. తర్వాత పోలీస్ స్టేషన్ లో ఉన్న వైర్లెస్ సిస్టం ఎలా పని చేస్తుంది, ఎఫ్ ఐ ఆర్ ను ఎలా నమోదు చేస్తారో వివరించారు. సమాజం గురించి విద్యార్థులలో అవగాహన పెంచుతున్న జనవిజ్ఞాన వేదికకు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, ప్రధాన కార్యదర్శి సునీత, లాయర్ హరిత, కోఆర్డినేటర్స్ అక్షయ, హాసిని, యోచిత, జాహ్నవి, జావీద్, దస్తగిరి, మనోజ్, నిఖిల్ తేజేష్, సౌఖ్య, ధరణి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 29న తంబళ్లపల్లె మండల సమావేశం

తంబళ్లపల్లె, మే 23, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 29వ తేదీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అనసూయమ్మ, మండల కోఆప్షన్ మెంబర్ జమాల్ బాషా ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో ఆనంద్‌కుమార్ విలేకరులకు తెలిపారు. ఈ మండల సర్వసభ్య సమావేశానికి మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, వీఆర్వోలతో పాటు సింగల్ విండో, వాటర్ షెడ్, ఆర్‌బీకే, మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, మెంబర్లు, మండలంలోని మండల స్థాయి అధికారులు, వాలంటీర్లు తప్పక హాజరు కావాలన్నారు. అధికార యంత్రాంగం తమ శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికలను సర్వసభ్య సమావేశానికి మూడు రోజులు ముందే మండల పరిషత్ కార్యాలయానికి అందజేయాలన్నారు.

## వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి..

తంబళ్లపల్లె, మే 23, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని నాలుగు పంచాయతీలలో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఆనంద్‌కుమార్ విలేకరులకు తెలిపారు. తంబళ్లపల్లె మండలంలోని బాలిరెడ్డిగారిపల్లె, పంచాలమర్రి, కుక్కరాజుపల్లి, పంచాయతీలకు (జనరల్) అభ్యర్థులు, కోసువారిపల్లి పంచాయతీకి (బీసీ) అభ్యర్థి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పదో తరగతి పాసైన అభ్యర్థులు ఈనెల 25వ తేదీ సాయంత్రం లోగా దరఖాస్తు చేసుకోవాలని 29వ తేదీన అభ్యర్థుల ఎంపిక నాలుగు మండలాల స్థాయి కమిటీ ఎంపిక చేస్తుందన్నారు. ఈనెల 30న ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామన్నారు. మండలంలోని అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఆనంద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రాయల్టీ విషయంలో ఎమ్మెల్యే సేవలు అభినందనీయం



ఎర్రగుంట్ల, మే 23,

ప్రభాతవార్త:

గత మూడు నెలలుగా నాపరాయి పరిశ్రమ యజమానులు వ్యాపారవేత్తలు రాయల్టీ విషయంలో పడుతున్న ఇబ్బందులను దగ్గరగా గమనించిన జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం సుధీర్ రెడ్డి ఈ విషయాన్ని కడప ఎంపీ అవినాష్ రెడ్డి సహాయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి పలు దఫాలు తీసుకెళ్లడం జరిగింది. పదేపదే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఈ విషయాన్ని ప్రస్తావించడంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాయల్టీ విషయంలో నాపరాయి పరిశ్రమ వ్యాపారవేత్తలకు, యజమానులకు మినహాయింపులు ఇవ్వడం జరిగింది. విషయం తెలుసుకున్న నాపరాయి పరిశ్రమ యజమానులు, వ్యాపారవేత్తలు జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారిని కలిసి తమ సమస్యను సొంత సమస్యగా భావించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సుధీర్ రెడ్డిని సన్మానించి, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్ రెడ్డి, ఎర్రగుంట్ల మండల వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ ఎం సురేంద్ర నాథ్ రెడ్డి నాపరాయి పరిశ్రమ యజమానులు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అసమర్థత వల్లే విద్యుత్ కోతలు చార్జీల పెంపు

### సబ్‌స్టేషన్ వద్ద టిడిపి నిరసన



వీరబల్లి, మే 23 ప్రభాతవార్త :

ప్రభుత్వ అసమర్థత వల్లే విద్యుత్ కోతలు రోజు రోజుకు పెరుగుతున్నాయని, పదేపదే విద్యుత్ ఛార్జీలను పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని తెలుగుదేశం పార్టీ వీరబల్లి మండల అధ్యక్షులు భానుగోపాల్ రాజు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు మంగళవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద సీనియర్ నాయకులు రెడ్డప్ప రెడ్డితో కలిసి నిరసన కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం లూటీ, అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై 57 వేల కోట్ల భారాన్ని మోపుతున్నారని తెలియజేశారు. జగన్ ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఒక్క యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచింది లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ వెంకట్రామరాజు,నాగసుబ్బయ్య నాయిడు, జయచంద్రా రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు రెడ్డి,బాస్కర రాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ, ,మండల ఉపాధ్యక్షుడు దుర్గంఆంజి నేయులు, తెలుగుయువత జిల్లా కార్యదర్శి నేతి రమేష్ బాబు,రామచంద్ర, సిద్దిరాజు, ఉప్పు వెంకటచలపతి, సుదాకర,వర్ల ఆంజినేయులు,రవిరాజు సీతా రామరాజు,వి ఆంజినేయులు, వి.మహేష్, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తపల్లి పంచాయితీ ప్రజలకు తాగునీటిని అందించాలని సర్పంచ్‌కు వినతి



ప్రొద్దుటూరు అర్బన్, మే 23

ప్రభాతవార్త :

కొత్తపల్లి పంచాయితీ పరిధిలోని త్రాగునీటి పైప్లైన్ లీకేజీలు అనేక చోట వున్నాయని సరిచేసి శుభ్రమైన త్రాగు నీటిని అందించాలని మంగళవారం ఇన్సాఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని అనేక చోట్ల త్రాగునీటి పైపులైను లీకులు వున్నాయని ఆనీటిలో పందులు, కుక్కలు,పశువులు దొర్లాడుతూ ఆనీటిలో మల మూత్ర విసర్జనలు చేయ డంతో ఈ మురికి నీరుగా మారుతుందని వారన్నారు ఈ వాటర్ ట్యాంక్ వద్ద పైపులు లీకేజీ వచ్చి మురికి నీరు నిలబడి పాచి పట్టి వున్నది ఈ నీరు త్రాగు నీటి పైపులైన్లో కలిసె అవకాశం వుంది కలుషితమై ఈ మురికి నీరు కొత్తపల్లె పంచాయతీ ప్రజలు త్రాగితే అనేక అంటురోగాలు కలరా, వాంతులు, విరేచనాలు అనేక రోగాలు ప్రబలి ప్రజలు ఇబ్బందులకు గురి అవుతారు అన్నారు అంతేకాకుండా పంచాయతీకి సరఫరా అయ్యే నీటి పైపులు అనేకచోట్ల లీకులు ఉన్నవి మరియు నీటిని వదులు వాళ్ల గుంతలలో నీరు నిలబడి మురికి వాసన వస్తున్నది ఈ విషయంపై కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ శివ చంద్ర రెడ్డిని కలిసి వెంటనే పైపులైను లీకులు మరమ్మతులు చేసి కొత్తపల్లె పంచాయతీ ప్రజలకు శుభ్రమైన మంచినీటిని అందించి ప్రజలను అనారోగ్యాలకు గురి కాకుండా చూడాలని ఇన్సాఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

## దండాలు..దండాలు మారెమ్మ తల్లో... ఘనంగా అమ్మవారి ప్రతిష్ట

### విద్యుత్ దీపాలతో కళకలలాడిన గ్రామం




అమ్మవారిని ప్రతిష్టించిన దృశ్యం, బోణాలు తీసుకెలుతున్న మహిళలు

రామసముద్రం, మే 23 ప్రభాతవార్త :

రామసముద్రంకు రెండు కిలోమీటర్ల ముందుగానే వచ్చే తిరుమలరెడ్డిపల్లెలో జాతరో..జాతరతో గ్రామమంతా దండాలు..దండాలు మారెమ్మతల్లో అంటూ అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ జాతర మంగళవారం రాత్రి కన్నుల పండగగా సాగింది. గ్రామానికి చెందిన ఆరుగురు గ్రామ దేవతలకు మహిళలు దీలు బోణలు మోసిన అనంతరం అర్ధరాత్రి సమయంలో ఆచారంగా తెచ్చిన పట్టుచీర, సారె, పసుపు, కుంకుమలతో అమ్మవారిని ప్రతిష్టించారు. ఇక్కడ నుండి జాతర ప్రారంభమైంది. తొలిపూజకు గ్రామంలోని ప్రముఖులు, స్థానికులు హాజరై అమ్మవారిని దర్శించుకొన్నారు. వేకువజాము నుండి అమ్మవారికి ఘనంగా పూజలు, అభిషేకాలు జరిగాయి. మహిళలు దీలు, బోణాలు మోసి మొక్కులు తీర్చుకొన్నారు. ఆలయం వద్ద జంతుబలి ఇచ్చారు. ప్రతి ఇంటా పచ్చటి తోరణాలు, రంగురంగుల ముగ్గులు, వంటలతో కళకలలాడాయి. మహిళలు ఉపవాసదీక్షలతో పూజలు నిర్వహించారు. తిరుమలరెడ్డిపల్లె గ్రామం, చుట్టుపక్కల గ్రామాల్లో, దేవాలయాలు, పలు పురవీధుల్లోని ప్రాంతాల్లో విద్యుత్‌దీపాలు, అమ్మవారి ఫ్లెక్సీలు విద్యుత్ దీపాలతో కళకలలాడాయి. ప్రత్యేకంగా మంగళవారం రాత్రి అమ్మవారిని అలంకరించి ప్రతిష్టించారు. రోడ్డుకు ఇరువైపులా చిల్లర దుకాణాలను భారీగా ఏర్పాటుచేశారు. కొనుగోలు దారులతో రోడ్డు రద్దీగా మారింది. చిన్నపిల్లల ఆట వస్తువులు భారీగా అమ్మకాలు జరిగాయి. ఆలయంలో రాత్రి జాతరలో జంతుబలి ఇచ్చి జాతరను ప్రారంభించారు. రాత్రి అమ్మవారిని ప్రతిష్టించేందుకు అమ్మవారిని ప్రత్యేక బండిలో అలంకరించి ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రతిష్టించారు. ఈ ఊరేగింపులో మేళతాళాలు బళ్ళారిడ్రమ్స్, టపాకాయలతో తీసుకొచ్చారు. ఊరేగింపుగా సాగింది. అమ్మవారిని భక్తులు దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధుల, ప్రజలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సాంకేతిక సదస్సులో కెఎస్ఆర్ఎం అధ్యాపకుని ప్రసంగం



డాక్టర్ మైకెల్ మిల్టింగ్టన్ సిఇఒ అబెట్ (అమెరికా) నుండి ప్రశం సాపత్రం అందుకుంటున్న పి. రాజేంద్ర కుమార్

కడప, మే 23 ప్రభాతవార్త :

నాన్ యాంగ్ టెక్నో లాజికల్ విశ్వ విద్యాలయం లో సింగపూర్ వాబ్ క్రియేటివ్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మే 10-12 వ తేదీలలో నిర్వహించిన 'అంతర్జాతీయ గ్లోబల్ సింపోసియంలో లోతైన అంతర్జాతీయ సహకారాలు' అనే అంశంపై కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో సహ ఆచార్యులుగా పనిచేస్తున్న రాజేంద్ర కుమార్ ప్రసంగం చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎస్ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి మాట్లాడుతూ అంతర్జాతీయంగా ఈ సహకారం వల్ల సాధారణ, నిర్దిష్ట ట్రస్ట్ ప్రాంతాలపై విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రాజెక్ట్ లు, ఇంటర్న్షిప్ లు, పారిశ్రామిక, పరిశోదన, ఆక్రిడిటేషన్ సంబంధిత సవాళ్లతో కూడిన అంశాలపై దృష్టి సారించేందుకు వేదిక అవుతుందని, తద్వార విద్యా సంస్థలకు పరిశ్రమలు, వృత్తిపరమైన సంస్థల మధ్య ఉత్ప్రేరకంగా సులభతర సహకార స్ఫూర్తిని పెంపొందడానికి సులభతరం అవుతుంది అని తెలిపారు. ఉత్తమ ప్రసంగం చేసిన రాజేంద్రకుమార్ , కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి , సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. అమరనాథ్ రెడ్డి, అడ్మనిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్ , వివిధ విభాగాల అధిపతులు అభినందించారు.

## బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బాలకృష్ణ యాదవ్‌కు ఘన సన్మానం..



కడప వైద్యవిభాగం, మే 23,

ప్రభాతవార్త:

అఖిల భారత యాదవ మహా సంఘం ఆధ్వర్యంలో బీజేపీ కడప పార్లమెంటు కన్వీనర్‌గా నియామకమైన బాలకృష్ణ యాదవ్‌కు మంగళవారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ పార్లమెంటు కన్వీనర్ బాలకృష్ణ యాదవ్ మాట్లాడుతూ బీజేపీలో కష్టపడి పని చేసే కార్యకర్తకు ఎప్పుడూ స్థానం ఉంటుందని నాకు కడప పార్లమెంటు కన్వీనర్గ పార్టీ పదవి ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రధాని మోదీ పేద ప్రజల సుభిక్షం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా పని చేస్తానని తెలిపారు. అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ అధ్యక్షులు బసగాని లచ్చుమయ్య యాదవ్ మాట్లాడుతూ బాలకృష్ణ యాదవ్ గత 30 సంవత్సరాలుగా రాజకీయాలలో కొనసాగుతూ బీసీల కోసం చేసిన కృషి ఎనలేనిదన్నారు. బీజేపీ పార్టీలో చేరిన అనతికాలంలోనే ఆయన చేసిన సేవలు గుర్తించి పార్టీ బబీజేపీ కడప పార్లమెంటు కన్వీనరుగా నియమించడం చాలా సంతోషకరమన్నారు. ఈ సన్మాన కార్యక్రమం యాదవ మహాసంఘ సభ్యులు గంగాదేవి, గంగయ్య యాదవ్, ప్రతాప్ యాదవ్, విజయ్ కుమార్ యాదవ్, తిరుమల రెడ్డి, యాదవ్ సంజీవ రాయుడు యాదవ్, సుబ్బరాయుడు యాదవ్, రవితేజ యాదవ్, రాజశేఖర్ యాదవ్, అచ్చయ యాదవ్, కిరణ్ యాదవ్, బీజేపీ పార్టీ జిల్లా కార్యదర్శి అనంత కేశవరావు, లక్ష్మణరావు యాదవ మహాసంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సేవ చేయడం దేవుడిచ్చిన వరం లాంటిది

### - తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు



కడప వైద్యవిభాగం, మే 23,

ప్రభాతవార్త:

కడప నగరంలోని రహమతీయ కన్వెన్షన్ హాలులో పేద ముస్లిం మైనార్టీ చిన్నారులకు ఉచిత ఒడుగుల కార్యక్రమం జరిగింది. ఇందులో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్ బాబు మాట్లాడుతూ పేద ముస్లిం చిన్నారులకు సేవ చేయడం ఒక పుణ్య కార్యమని గత 20 సంవత్సరాల నుంచి మా తల్లిదండ్రులైన జనాబ్ అమీర్‌జాన్, తాహిరున్నీసాల జ్ఞాపకార్థం అమీర్‌బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఉచితంగా ఒడుగుల కార్యక్రమం జరిపించడం జరుగుతోందన్నారు. అలాగే వారికి మందులు, బట్టలు, గోధుమ పిండి, చక్కెర, నెయ్యి ప్యాకెట్ పంపిణీ చేస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాలను పేద, ధనిక అనే బేదం లేకుండా సేవ చేయడం దేవుడిచ్చిన వరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వికాస్ హరి, తెలుగు రైతు నాయకుడు జి.లక్ష్మారెడ్డి, తెలుగుదేశం నాయకులు జలతోటి జయకుమార్, సీఎస్ నాసర్ అలీ, కొమ్మలపాటి సుబ్బరాయుడు, నరేంద్రకుమార్, కొండా సుబ్బయ్య, కొండ్రెడ్డి జనార్దన్‌రెడ్డి, గాజులపల్లి రాఘవ, శ్రీనివాసులు, వెంకటేష్ యాదవ్, రాయల్ కరీముల్లా, సయ్యద్ వలీ, బుల్లెట్ నూర్, డా.ఎజాస్, డా.కరీముల్లా, ఇంతియాజ్ మైనుద్దీన్, పర్వీన్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు ఛార్జీల పెంపు, కోతలపై తెదేపా నేతల భారీ నిరసన



కడప వైద్యవిభాగం, మే 23,

ప్రభాతవార్త:

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో పెరిగిన కరెంటు కోతలు, విద్యుత్తు ఛార్జీల పెంపును నిరసిస్తూ మంగళవారం కడప నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా అమీర్‌బాబుతో పాటు తెదేపా పార్లమెంటు ప్రధాన అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, తెలుగు రైతు నాయకుడు జి.లక్ష్మిరెడ్డిలు పాల్గొని అనంతరం వారు మాట్లాడారు. జగన్‌రెడ్డి లూఠీ, అవినీతి కారణంగా విద్యుత్తు వినియోగదారులపై రూ.57,18 కోట్ల భారాలు మోపారన్నారు. క్విడ్ ప్రోకోలకు ప్రభుత్వ విద్యుత్తు సంస్థల్లో వాటి సామర్థ్యం మేరకు ఎందుకు విద్యుత్తు ఉత్పత్తి చేయడం లేదని వారు ప్రశ్నించారు. కోతలు లేని కరెంటు ఇవ్వాలని, విద్యుత్తు కొనుగోళ్ల అవినీతిపైన, ఒప్పందాలపైన విచారణ సంఘం ఏర్పాటు చేయాలన్నారు. పెంచిన విద్యుత్తు ఛార్జీలు వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జలతోటి జయకుమార్, నక్కల శివరామ్, కొమ్మలపాటి సుబ్బరాయుడు, సానపురెడ్డి రవిశంకర్‌రెడ్డి, యాటగిరి రామ్‌ప్రసాద్, నాసర్ అలీ, మాసా కోదండరామ్, నభీకోట శ్రీనివాసులు, జియావుద్దీన్, మేకల వెంకటేష్ యాదవ్, ప్రేమ్‌కుమార్, మమ్మద్, కొమ్మలపాటి సురేష్, సుబ్బరాయుడు యాదవ్, వార్డు ఇన్‌ఛార్జిలు జనార్ధన్‌రెడ్డి, భరత్, శ్రీనివాసులు, అంజి, వరదా కిరణ్, సుధాకర్ యాదవ్, రమేష్‌బాబు, టీడీపీ నగర మహిళా నాయకురాలు వరదా పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే



చాపాడు, మే 23 ప్రభాతవార్త :

వాలంటీర్ల సేవలు అభినందనీయమని మైదుకూరు ఎమ్మెల్యే .ఎస్. రఘురామిరెడ్డి కొనియాడారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సభా భవనంనందు ఎంపీపీ లక్ష్మయ్య అధ్యక్షతన, "వాలంటీర్లకు వందనం'' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు అందించడంలోవాలంటీర్లుకీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో పింఛను తీసుకోవాలంటే కార్యాలయాల చుట్టూతిరగాల్సి వచ్చిందన్నారు. జగనన్న పాలనలో వాలంటీర్లు ఒకటో తేదీ వేకువ జామునే తలుపు తట్టి లబ్ధిదారులకు పింఛను అందజేస్తున్నారు. మండలంలోనిభద్ర పల్లె గ్రామానికి చెందిన శకుంతల అనే మహిళ వాలంటరీ క"సేవా వజ్ర" తో పాటు పల్లవోలు గ్రామానికి చెందిన ఇరువురికి "సేవా రత్న"వచ్చినట్లు అధికారులు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ నాయుడు , ఈ ఓ పి ఆర్ డి, రాధాకృష్ణ వేణి, సచివాలయాల కన్వీనర్ అన్నవరం రామ్మోహన్ రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, సోమల మహేశ్వర్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, పలువురు వైకాపా నాయకులు, వివిధ గ్రామాల వాలంటీర్లు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## టీడీపీకి హనీఫ్ రాజీనామా

కలికిరి, మే 23, ప్రభాతవార్త:



రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ హనీఫ్ మంగళవారం తెదేపాకు రాజీనామా చేస్తూ రాజీనామా లేఖలో రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడుకు పంపడం జరిగింది. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో తనకు గుర్తింపు లేకపోవడంతోనే మనస్తాపం చెంది పార్టీకి రాజీనామా చేసినట్లు హనీఫ్ పేర్కొన్నారు.

## సీఎం జగన్ వీరాభిమాని స్కూటర్ యాత్ర

తంబళ్లపల్లె, మే 23, ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరో మారు ముఖ్యమంత్రి కావాలని ఉదయగిరికి చెందిన అడవికట్టి రాజు స్కూటర్ యాత్ర చేపట్టారు. మంగళవారం ఆయన నెల్లూరు జిల్లా నుంచి స్కూటర్ యాత్ర చేసుకుంటూ మొత్తం 25 నియోజకవర్గాలు యాత్ర పూర్తి చేసుకొని 26వ నియోజకవర్గంగా తంబళ్లపల్లెలో మంగళవారం సాయంత్రం ప్రవేశించారు. ఈ సందర్భంగా ఆయన తంబళ్లపల్లె క్రాస్ రోడ్డులో మైకు ద్వారా రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాల పథకాన్ని ప్రజలకు అవగాహన కల్పించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం సైతం సీఎం జగన్ మరియు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల సహకారంతో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఘనమైన అభివృద్ధి చేసినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో తిరిగి రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి రావడం ఖాయమని మరో మారు సీఎం పీఠంపై జగన్‌మోహన్‌రెడ్డి కూర్చోవడం మీరే చూస్తారన్నారు. ఆయనతో పాటు త్రిమూర్తులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్‌రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిలు ఘన విజయం ఖాయమని జోష్యం చెప్పారు.

## విద్యుత్తు ఛార్జీల పెంపునకు నిరసనగా ఆందోళన



బి.కొత్తకోట, మే 23, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్తు ఛార్జీలకు నిరసనగా మంగళవారం బి.కొత్తకోటలో తెదేపా నాయకులు విద్యుత్తు సబ్ స్టేషన్ ఎదుట పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె కోఆర్డినేటర్ కుదుము శ్రీనివాసులు, టీడీపీ మండల కన్వీనర్ నారాయణస్వామిరెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతోందని డీజిల్, పెట్రోలు, గ్యాస్, ఆర్టీసీ, నిత్యావసర సరుకులు ధరల పెంపుతో ఇప్పటికే నిరుపేద వర్గాల ప్రజల నడ్డి విరిచిన ఈ చేతకాని ప్రభుత్వం ఈ వేసవిలో విద్యుత్తు ఛార్జీలు సైతం 57.189 కోట్ల భారం ప్రజలపై మోపారని దుయ్యబట్టారు. విద్యుత్తు ఛార్జీలు పెంపుతో వినియోగదారులపై పడిన భారాలు రూ.17.093 అన్నారు. అలాగే ధరలు పెంచి సామాన్య ప్రజలపై ఆర్థిక భారం మోపినట్లు విమర్శించారు. ఈ నాలుగున్నరేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసిగి వేశారన్నారు. ధరల పెంపుతో పాటు ఇష్టారాజ్యంగా అక్రమ సంపాదన, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెట్టించడం పరిపాటిగా మారిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలవడం ఖాయమని జోష్యం చెప్పారు. పెంచిన విద్యుత్తు ఛార్జీలు వెంటనే తగ్గించకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి దేవరింటి కుమార్, రాష్ట్ర టీడీపీ మైనార్టీ ప్రత్యేక సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మస్తాన్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మోటుకు శివ, మాజీ ఉపసర్పంచ్ షమీవుల్లా, సుకుమార్, ఆనంద్, రంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రెడ్డన్న పాల్గొన్నారు.

## బి.కొత్తకోట మండల అభివృద్ధికి సహకరించండి

బి.కొత్తకోట, మే 23, ప్రభాతవార్త:



బి.కొత్తకోట మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని రఫీక్ అహ్మద్‌ను బాస్ ప్రతినిధులు కోరారు. మంగళవారం తహసీల్దార్ రఫీక్ అహ్మద్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను బాస్ నాయకులు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండలంలోని రెవెన్యూ సమస్యలపై తమ పూర్తి సహకారం అందిస్తామని మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కె.వి.రమణ, జిల్లా బాస్ నాయకులు సింగన్న, సచిన్, బాస్ బి.కొత్తకోట, పీటీఎం మండల అధ్యక్షులు పలక వెంకటేష్, కాట్నగల్లు రమణ, బాస్ నియోజకవర్గ నాయకులు సదుం కదిరప్ప, మాధవ, బాస్ మండల నాయకులు వంకట్, బి.కె.శంకర్, ఎస్.గంగాద్రి, ఆనంద్, మారప్ప తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై కర్రలతో దాడి

మదనపల్లెక్రైం, మే 23 ప్రభాతవార్త:



ఓ వ్యక్తిపై కొందరు వ్యక్తులు కర్రలతో మూకుమ్మడి దాడి చేశారు. చిత్తూరుజిల్లా పుంగనూరు మండలం బర్నేపల్లెకు చెందిన శంకర(37)కూలి పనులు చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో సోదరి కొంతకాలం కిందట మృతి చెందడంతో ఆమె కుమార్తె భారతిని పోషించి చదివిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన మురగేష్ కొద్దిరోజులుగా భారతిని ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. అతని తల్లిదండ్రులకు పలుమార్లు చెప్పినా, మందలించినా మారకపోవడంతో మంగళవారం శంకర్ యువకుడిని చేయి చేసుకొన్నాడు. దీంతో కక్షసాధింపుగా మురగేష్ అతని కుటుంబీకులు కలసి శంకర్‌పై కర్రలతో మూకుమ్మడిగా దాడి చేశారు. గాయపడిన అతన్ని కుటుంబీకులు 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వెలుగుస్కూల్‌తో శరత్‌బాబుకు ప్రత్యేక అనుబంధం



మదనపల్లె, మే 23 ప్రభాతవార్త :

సినీనటుడు శరత్‌బాబుకు మదనపల్లెలోని వెలుగు ప్రత్యేక పాఠశాల సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డితో ప్రత్యేక అనుబంధం ఉంది. 2012లో శరత్‌బాబు వెలుగు పాఠశాలకు విచ్చేసి అక్కడి బుద్ధిమాంద్యులతో గడిపారు. అప్పటి నుంచి హార్స్‌లీహిల్స్‌లోని తన సొంత భవనానికి వచ్చినప్పుడల్లా మదనపల్లెలోని వెలుగుస్కూల్‌కు విచ్చేసేవారు. అనేక పర్యాయాలు వెలుగు స్కూల్‌కు శరత్‌బాబు రావడం వల్ల ఉదయ్‌మోహన్‌తో ప్రత్యేక అనుబంధం ఏర్పరచుకొన్నారు. శరత్‌బాబు మృతిపట్ల వెలుగు స్కూల్ సెక్రటరీతో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వృద్ధులు సంతాపం తెలిపారు.

## భూ కబ్జాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు

మదనపల్లె డిఎస్‌పి కేశప్ప

మదనపల్లె, మే 23 ప్రభాతవార్త :



భూ రికార్డులు లేకుండా నకిలీ డాక్యుమెంట్లుతో భూ కబ్జాలకు పాల్పడితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని డిఎస్‌పి కేశప్ప తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తన సబ్‌డివిజన్ పరిధిలో ఎక్కడా ఎలాంటి అక్రమాలు జరిగినా సహించేది లేదన్నారు. భూ విలువ పెరగడం వల్ల పలువురు నకిలీ డాక్యుమెంట్లతో భూకబ్జాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై ఫిర్యాదులు వస్తే విచారణ జరిపి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే భూకబ్జాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరిగిందన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదన్నారు. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. తంబళ్ళపల్లె, మదనపల్లె నియోజకవర్గాల్లోని పోలీస్‌స్టేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులను కూడా త్వరతిగతిన పరిష్కరిస్తామన్నారు. క్రిమినల్స్‌పైన ప్రత్యేక నిఘా ఉంచి శాంతిభద్రతలను పరిరక్షిస్తామన్నారు. స్పందనాలో వచ్చే ఫిర్యాదులు కూడా త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.

## మంత్రి అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

ఎంఎస్‌పి జిల్లా ఇన్‌చార్జ్ నరేంద్ర డిమాండ్



మదనపల్లె, మే 23 ప్రభాతవార్త :

మందక్రిష్ణ మాదిగపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, మాదిగజాతికి క్షమాపణలు చెప్పాలని ఎంఎస్‌పి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ ఎస్.నరేంద్రబాబు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ఎస్‌సి, ఎస్‌టిలపై జరుగుతున్న ఆకృత్యాలను విజయవాడలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మందక్రిష్ణమాదిగ ప్రశ్నిస్తే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమాధానం చెప్పలేక వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పాలకులు ఎవరైనా దళిత గిరిజన ఇతర అనగారిన వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిన ప్రతి సందర్భంగాలో ప్రశ్నించు గొంతుగా మందక్రిష్ణ మాదిగ నిలిచారన్న విషయం గుర్తు చేశారు. 40ఏళ్ల రాజకీయాల్లో ఉన్న మంత్రి పెద్దిరెడ్డి మందక్రిష్ణమాదిగపై చేసే విమర్శలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరేటివాసు, వై.రాజా, రవి, రెడ్డిశేఖర్. రాజేష్, రెడ్డినారాయణ, గంగాధర్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాలెంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించండి

ఏఐటియుసి నాయుకులు డిమాండ్

మదనపల్లె, మే 23 ప్రభాతవార్త :

వార్డు వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి సాంబశివ మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్‌చేశారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో 50నుంచి 100కుటుంబాలకు చొప్పున్న వాలంటీర్లు ప్రజలకు సేవలు అందిస్తున్నారని అర్హులైన వారందరికి పథకాలు అందిస్తున్నారన్నారు. వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనం పెంచాలన్నారు. వాలంటీర్లను అధికారపార్టీ నాయకులు సత్కారాలతో మభ్యపెట్టడం వల్ల వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడదని వేతనాలు పెంచి ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం మారితే వాలంటీర్లకు ఉద్యోగ భద్రత ఉండదని, భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఎంపిచే సోషల్‌మీడియా మీటింగ్ పోస్టర్ ఆవిష్కరణ

మదనపల్లె, మే 23 ప్రభాతవార్త :



జూన్ 3న సోషల్‌మీడియా సమావేశం పోస్టర్లను ఎంపి మిథున్‌రెడ్డిచే ఆవిష్కరించారు. తంబళ్ళపల్లె, పుంగనూరు, మదనపల్లె నియోజకవర్గాల సోషల్‌మీడియా సమావేశానికి సంబంధించిన పోస్టర్లను రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలచే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికే ఛైర్మెన్ వెంకటేశ్వరరెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులుఅజారుద్దీన్, నియోజకవర్గ సోషల్‌మీడియా కన్వీనర్లు మధుకూర్‌రెడ్డి, మండల కన్వీనర్లు గణేష్, గౌతం, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేట తెచ్చిన తంట

మదనపల్లెక్రైం, మే 23 ప్రభాతవార్త :

నీటమునిగి తల్లికూతుళ్ళు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మదనపల్లెలోని దిగువ కురవంకకు చెందిన రమణయ్య భార్య రమణమ్మ(45) కుమార్తె లక్ష్మీప్రసన్న(18)లు మంగళవారం చేపలు పట్టేందుకు బైపాస్‌రోడ్డులోని రెడ్ల చెరువులోకి వెళ్ళారు. ఈ క్రమంలో చెరువులోకి దిగి చేపలు పడుతుండగా పూడులో చిక్కుకుని నీటి మునిగారు. దీంతో బిగ్గరగా కేకలు వేయడంతో స్థానికులు కనుగొని తల్లి కూతుళ్ళునుబయటకు తీశారు. ఊరిరాడక నీటిని మింగేయడంతో అస్వస్థతకు గురై 108లో జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి చికిత్సలు చేయించారు. తాగేసిన నీటిని బయటకు కక్కిస్తున్నారు. బాధితులను ఐసియూలో ఉంచి మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు డాక్టర్లు చెప్పారు. ఈ మేరకు విచారిస్తున్నట్లు తాలూకాపోలీసులు తెలిపారు.

## తేనెటీగల దాడి నలుగురికి గాయాలు

రామసముద్రం, మే 23 ప్రభాతవార్త:



రామసముద్రంలో తేనెటీగల దాడిలో నలుగురు గాయాల పాలయ్యారు. బాధితుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. రామసముద్రంకు చెందిన బోయకొండ రాధ, విశ్వనాత్, అఖిలలు కలసి సొంత పనిమీద చెంబకూరు వద్ద ఉన్న వ్యాసాయ పొలం వద్దకు వెళ్ళారు. అదే సమయంలో అక్కడున్న మద్దిచెట్టులో పెద్ద తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేశాయి. గాయడిపన వారిని మెరుగైన వైద్యం కోసం మదనపల్లెలోని జిల్లా వైద్యశాలకు తరలించారు.

## ద్రవ జీవామతాలతోనే పంటలకు ఎంతో మేలు

వాల్మీకిపురం, మే 23ప్రభాతవార్తః



ద్రవ జీవామతాలతోనే పంటలకు ఎంతో మేలు అని ప్రకతి వ్యవసాయ మండల కమ్యూనిటీ రిసోర్సుపర్సన్ రెడ్డిబాష అన్నారు. మంగళవారం మండలంలోని జర్రావారి పల్లె పంచాయతీలోని రైతు ఆనంద్ వ్యవసాయ పొలంలో క్షేత్రస్థాయిలో ద్రవ జీవామత తయారీని చేసి చూపించి రైతులకు సూచించారు. అనంతరం ప్రకతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించి ప్రకతి వ్యవసాయంలో లాభదాయకమైన అంతర్ పంటలు సాగుపై రైతులకు అవగాహన కలి ్పించారు. ఈకార్యక్రమంలో ప్రకతి సిబ్బంది పెద్దరెడ్డెయ్య, అనురాధ, శ్రీరాములు, రైతులు

## తెదేపాకి షేక్ హనీఫ్ రాజీనామా

పీలేరు, మే 23 ప్రభాతవార్తః

తెదేపా నాయకుడు ముస్లీం మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ హనీఫ్ తెదేపా సభ్యత్వానికి పదవికి రాజీనామా చేశారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ పేదవారికి ఆపదలో ఉన్న అభాగ్యులకు సేవ చేయాలన్న సంకల్పంతో మైనారిటీ జేఏసీ సేవా సంస్థను స్థాపించి దాని ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల క్రితం కరోనా వ్యాధి బారిన పడి మతిచెందిన మతదేహాలను అంత్యక్రియలు నిర్వహించడానికి తమ సొంత కుటుంబ సభ్యులే వెనుకడుగు వేసిన సందర్భంలో తాను స్థాపించిన సేవా సంస్థ లోని యువకులతో పేద, ధనిక తారతమ్యం లేకుండా ఒక్క రూపాయి ఎవరిని ఆశించకుండా తన సొంత డబ్బులతో దాదాపు 250పైగా మతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిపారు. తాను చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించిన తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తనను పిలిచి సన్మానించి తెదేపా లోకి ఆహ్వానించి మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగాఈ నియమించారని తెలిపారు. పార్టీ కోసం అధ క్షులు ఇచ్చిన గౌరవం కోసం పార్టీ అదేశించిన కార్యక్రమాలను తన సొంత డబ్బులతో నిర్వహించానని ఐతే పార్టీలో తన ఎదుగుదల నచ్చని కొంతమంది నాయకులు తనపై కుట్రలు పన్ని వైసీపీతో లాలూచీపడి తనపై తప్పుడు కేసులు బనాయించారని వివరించారు. పార్టీలో తనపై జరుగుతున్న కుట్రలను పార్ట పెద్దల దష్టికి తీసుకెళ్లానని వారు కూడా నా మనోవేదనను అర్థం చేసుకోలేదని పార్టీలో తనకు జరిగిన అన్యాయం , అవమానం భరించలేక పారీకి పదవికి సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఈలేఖను తెదేపా జాతీయ కార్యాలయానికి తెదేపా అధ క్షులు అచ్చంనాయుడుకు పంపినట్లు ఆయన తెలిపారు.

## గూడరేవుపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



పీలేరు, మే 23 ప్రభాతవార్తః

ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గూడరేవుపల్లెలో గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. వచ్చే ఎని ్నకల్లో వైకాపాను ఆదరించాలని కోరారు. ప్రభుత్వ పథకాలు అందని వారు అధికారులను సంప్రదించాలని కోరారు. గతంలో ఎన్నడు లేని విధంగా పీలేరు పట్టణంలో కాలనీ ఇల్లు మంజూరుచేశామన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య, వైస్ ఛైర్మన్ రమేష్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్పోరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

వాల్మీకిపురం, మే 23 ప్రభాతవార్తః



కార్పోరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యను అందిస్తున్నామని పాఠశాల హెచ్‌ఎం శ్రీదేవి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి చదువుతూ మండలంలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు మేఘన (574), నౌజియా(564), మీనాక్షి(545)లకు పట్టణానికి చెందిన విశ్రాంతి అధ్యాపకులు గోవిందరెడ్డి వరుసగా రూ.2500, రూ.1500, రూ.1000లు నగదు బహుమతులును అందించి అభినందించారు. ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలోనే ఇంటర్ కళాశాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇక్కడ ఎంతో అనుభవం ఉన్న అధ్యాపకులచే బోధన ఉంటుందన్నారు. విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో పీజీటీలు నారాయణ, కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలగంగాధర్‌తిలక్, వెంకటేశ్వరరావు, రెడ్డి జాన్సన్, పుష్పలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతోనే నాయకులపై అభిమానం చాటుకోవాలి

వాల్మీకిపురం, మే 23 ప్రభాతవార్తః



సేవా కార్యక్రమాలతోనే మన అభిమాన నాయకులపై అభిమానం చాటుకోవాలని సర్పంచి మహిత అన్నారు. తెదేపా జాతీయ నేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, తనయుడు నల్లారి అమర్నాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని చింతపర్తి పంచాయతీ కార్యాలయ ఆవరణంలో మంగళవారం పెద్ద ఎత్తున తెదేపా నాయకులు ఆధ్వర్యంలో అమర్నాధరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగాఈ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణంలో తెదేపా నాయకులతో కలిసి సర్పంచి మహిత కేకు కట్‌చేసి తెదేపా నాయకులకు , కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం చింతపర్తి పరిసర ప్రాంతాల్లోని రోగులకు, వద్దులకు, నిరుపేదలకు పాలు, పండ్లు, రొట్టెలు పంపినీతో పాటు ఉచితంగాఈ భోజనాలను పంపినీ చేశారు.ఈకార్యక్రమంలో మాజీ విండో అధ్యక్షులు ద్వారకనాధరెడ్డి, తెదేపా నాయకులు శేషరెడ్డి, భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కేతు విశ్వనాథ్‌రెడ్డి మృతి తెలుగు కథా సాహిత్యానికి తీరని లోటు

రాజంపేట అర్బన్, మే 23 ప్రభాతవార్త

కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత అభ్యుదయ కథా రచయిత డాక్టర్ కేతు విశ్వనాథ్‌రెడ్డి తెలుగు కథా సాహిత్యానికి, సాహితి ప్రియులకు తీరని లోటు అని తెలుగుభాష సంరక్షణ సమితి జిల్లా సహాయ కార్యదర్శి గంగనపల్లె వెంకటరమణ ఒక ప్రకటనలో నివాళులర్పించారు. 1958లో కడప కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన రచించిన 'ఆమె' కథతో సాహితి ప్రస్థానం ప్రారంభించారన్నారు. ఆరున్నర దశాబ్దాలుగా తెలుగు కథా సాహిత్యంలో అలుపెరగక కృషి చేశారని కొనియాడారు. కేతు విశ్వనాథ్‌రెడ్డి కడపజిల్లా వాసి కావడం గర్వించదగ్గ విషయమన్నారు.

## క్యాన్సర్ బాధితురాలుని ఆదుకున్న బలిజ సంఘం నాయకులు

బద్వేలు, మే 23 ప్రభాతవార్త :

నిరుపేద కుటుంబంలో పుట్టి నిత్యం కూలీ పనులు చేసుకొని జీవనం సాగించే ఒక కుటుంబంలో క్యాన్సర్ వేధించడంతో ఆ కుటుంబాన్ని బలిజ సంఘం నాయకులు ఆదుకున్నారు. పట్టణంలోని అబ్బురాతి వీధికి చెందిన కొమ్మిశెట్టి రెడ్డిలక్ష్మి క్యాన్సర్‌తో బాధపడుతుంది. చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఈ మధ్య కాలంలో రెడ్డిలక్ష్మి కాలు తీసివేశారు. అంతే కాకుండా రోజు రోజుకూ క్యాన్సర్ అవయవాలన్నిటికి సోకుతుండడంతో వైద్య ఖర్చుల నిమిత్తం బద్వేలు బలిజ సంఘం నాయకులు ముందుకొచ్చి 61,500 రూపాయలు నగదు అందజేసి ఆదుకున్నారు. కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కొంకుల వెంకట రమణ, ప్రధాన కార్యదర్శి సురేంద్ర, సింగసాని శివయ్య, కొంకుల రాంబాబు, ఉపాధ్యాయుడు వెంకట్, బిజేపీ నాయకులు వెంకటేశ్వర్లు, నారాయణ స్వామి, శ్రీను, సింగంశెట్టి వెంకట సుబ్బయ్య, సుబ్బారావు, సుమంత్, పందుగాయల శ్రీను, బాసికాల శ్రీనుతో పాటు మరి కొంత మంది సభ్యులు పాల్గొని ఆమెకు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. రెడ్డిలక్ష్మీకి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స చేయించుకునే స్థోమత లేదని తెలియడంతో వెంటనే సభ్యులు ముందుకొచ్చి నగదును అందజేయడం పట్ల బలిజ సంఘం నాయకులు అభినందనలు తెలిపారు.

## కడప - బెంగళూరు రైల్వే లైన్ కోసం జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి

– సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు



లక్కిరెడ్డిపల్లె, మే 23, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 29న లక్కిరెడ్డిపల్లె నుంచి అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్ వరకు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లె మండలం లక్కిరెడ్డిపల్లె గ్రామ పరిధిలోని ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి దివంగత నేత డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 2006-07 సంవత్సరంలో కడప - బెంగళూరు రైల్వేలైన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి 50% నిధులు కేటాయిస్తామని ఒప్పుకొని 2010 సెప్టెంబరు మాసంలో అప్పటి రైల్వే శాఖామంత్రి మునియప్పతో శంకుస్థాపన చేయించి మొత్తం 4 దశలలో 5 సంవత్సరాలలోపు కడప బెంగళూరు రైల్వే లైన్ పూర్తి చేయాలని 2008-09 కేంద్ర బడ్జెట్ సమావేశంలో వెయ్యి కోట్ల అంచనాలతో ఆమోదం తెలిపి డిజైన్ చేశారు. కానీ నేడు అది నెరవేరకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. కావునా ఇప్పటికైనా పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈనెల 29వ తేదీన లక్కిరెడ్డిపల్లె నుంచి అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు జరిగే ప్రజాపాదయాత్రకు కర్షకులు, కార్మికులు, నిరుద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

## 26న గాలివీడు మస్థానే (దివానే సాహెబ్) ఉరుసు మహోత్సవాలు

– ఈనెల 26న గంధం, 27న ఉరుసు మహోత్సవం

గాలివీడు, మే 26ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పెద్దూరు కస్పాలో వెలిసిన శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ యూసుఫ్‌షా ఖాదరి ఖుతుఖ్ (ఉరఫ్) గాలివీడు మస్థానే (దివానే సాహెబ్) ఉరుసు మహోత్సవ కార్యక్రమం ఉరుసు కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలివీడు గ్రామంలో మస్థాన్ (దివానే సాహెబ్) ఉరుసు మహోత్సవాలు ఈనెల 26వ తేదీ శుక్రవారం గంధం, 27వ తేదీ శనివారం ఉరుసు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రెండు రోజుల ఖవ్వాలి పోటీలు జరుగును. కావున భక్తులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని దివానే సాహెబ్ వారి కృపకు పాత్రులై తమ కోరికలను తీర్చుకోవాలని వారు తెలిపారు. ఈ ఉరుసు మహోత్సవంలో పెద్ద ఎత్తున జరుగుతుందని భక్తులకు ఎలాంటి సౌకర్యాలు లేకుండా తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. కావున భక్తులు ఈ దివానే సాహెబ్ దర్గాను దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని దర్గా కమిటీ సభ్యులు ఆరీఫ్, మహబూబ్ బాషా, మస్థాన్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## బి.కొత్తకోటను వణికించిన ఈదురు గాలులు

బి.కొత్తకోట, మే 23, ప్రభాతవార్త:



మంగళవారం సాయంత్రం బి.కొత్తకోట మండల కేంద్రాన్ని ఈదురు గాలులు వణికించాయి. మండల కేంద్రంతో పాటు పలుచోట్ల ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో రైతులు బెంబేలెత్తుతున్నారు. గతంలో మండలంలో కురిసిన వర్షాలకు మండలంలోని పలు పంచాయతీలలో వరి పంటలతో పాటు వ్యాపార పంటలు, పండ్ల తోటలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా మండలంలోని బి.కొత్తకోటలోని రైతాంగం టమోటా పంట జీవనోపాధిగా విరివిగా పంటలు వేయడం ఆనవాయితీ. గత వర్షాలకు వరి పంటతో పాటు మొక్కజొన్న, కూరగాయల తోటలు, టమోటా తోటల నష్టం మరవకనే మంగళవారం మరో మారు గాలి, వాన బీభత్సంతో ఆందోళన చెందుతున్నారు. టమోటా ధరలు స్వల్పంగా పెరగడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతన్నలకు ఉపశమనం లభిస్తోందని భావించే సమయంలో ఇలా గాలి వాన రావడంతో టమోటా పంటలపై ఆశలు వదులుకొని నష్టాల బాట పయనించక తప్పదని రైతులు వాపోతున్నారు. మండల కేంద్రంలో ఈదురు గాలులకు పైకప్పులు ఎగిరిపోయేలా గాలులు వీచడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

## దినేష్ ఆర్థో హాస్పిటల్‌లో విజయవంతమైన శస్త్ర చికిత్సలు

– ఆర్థోపిడిక్ డా॥ కె.వెంకట శివ దినేష్

బద్వేలు అర్బన్, మే 23 ప్రభాతవార్త :



వయసు పైబడిన ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏదైనా చిన్నపాటి కీళ్ళు మరియు ఎముకల ఆరోగ్య సమస్యలు ఏర్పడినపుడు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే సంబంధించిన ఆర్థోపిడిక్ వైద్యులను సంప్రదించి ప్రాథమిక దశలో వైద్య చికిత్సలు చేయించుకోవడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని దినేష్ ఆర్థోపిడిక్ హాస్పిటల్ డా॥ కె.వెంకట శివ దినేష్ అన్నారు. బద్వేలు పట్టణంలోని సిద్ధవటం రోడ్ ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా ఇటీవల కాలంలో ప్రారంభించిన దినేష్ ఆర్థోపిడిక్ హాస్పిటల్‌లో డా॥ వెంకట శివ దినేష్ దీర్ఘకాలికంగా ఇబ్బందిపడుతూ బాధపడుతున్న అరుదైన మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలు, మోనో ఆర్టికులార్ రుమటాయిడ్ ఆర్థరైటిక్ (ఎంఆర్‌ఏ) అను అరుదైన కీళ్ళ వాతంతో బాధపడుతున్న హుస్సేన్ అనే వృద్ధునికి మోకాలు వంకర పోయి పూర్తిగా కీళ్ళు అరిగిపోయి ఉన్న సుబ్బమ్మ, గోపవరంకు చెందిన ఓ మహిళకు కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతంగా చేపట్టారు. అలాగే కాలువపల్లెకు చెందిన నారాయణమ్మ అనే మహిళకు అత్యాధునికమైన సబ్ వాస్టస్ పద్ధతి ద్వారా కీళ్ళ మార్పిడి చేసిన మొదటి రోజే వారిని నడిపించి డిస్‌చార్జ్ చేశారు. బద్వేలు ప్రాంత ప్రజలకు ఎముకలు, కీళ్ళ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారు గతంలో తిరుపతి, కడప, హైదరాబాదు, నెల్లూరు లాంటి నగరాలకు వెళ్ళి లక్షల్లో ఖర్చు పెట్టుకొని శస్త్ర చికిత్సలు చేయించుకునేవారు. అయితే ఇటీవల కాలంలో బద్వేలు పట్టణంలో నగర స్థాయిలో అనుభవజ్ఞులైన దినేష్ ఆర్థోపిడిక్ హాస్పిటల్ డా॥ వెంకట శివ దినేష్ ఎటువంటి రిస్క్‌తో కూడిన యాక్సిడెంట్స్, దీర్ఘకాలిక వ్యాధులకు అతి సులభంగా శస్త్ర చికిత్సలు చేపట్టడం వలన పలువురు వైద్య చికిత్సలు పొందిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా డా॥ వెంకట శివ దినేష్ మాట్లాడుతూ తమ హాస్పిటల్‌లో నిరుపేద ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించేందుకు తాము ఎప్పుడూ కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా మోకాళ్ళు పూర్తిగా అరిగిపోయి నొప్పితో ఇబ్బంది పడుతున్న వారికి నాణ్యమైన కీళ్ళ మార్పిడి ఆపరేషన్ ఒక మంచి అవకాశం అని, అపోహలు వీడి ఆపరేషన్ చేయించుకున్న వారికి మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. ఇప్పటికి అనేక రకాల ఎముకలు, కీళ్ళ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారిని అత్యంత తక్కువ సమయంలోనే సాధారణ స్థితికి తీసుకురావడం జరిగిందన్నారు. తమ హాస్పిటల్‌లో శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారు అత్యంత త్వరగా కోలుకొని సాధారణ స్థితికి వచ్చారన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించే విధంగా తాము కృషి చేస్తామన్నారు. వయసు పైబడిన వృద్ధులు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు.

# సీఎం జగన్‌రెడ్డి చేతకాని పాలన వల్లే విద్యుత్తు కోతలు, ఛార్జీల పెంపు

**– సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమంలో టీడీపీ నాయకులు**



**సంబేపల్లె, మే 23, ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతకాని పరిపాలన వల్లే రాష్ట్రంలో విద్యుత్తు ఛార్జిలు, కోతలు పెరుగుతున్నాయని పదే పదే విద్యుత్తు ఛార్జీలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని తెలుగుదేశం పార్టీ మాజీ జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి విమర్శించారు. తెదేపా పిలుపు మేరకు రాయచోటి తెదేపా ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రం లోని గుట్టపల్లి సబ్ స్టేషన్ వద్ద టీడీపీ మండల అధ్యక్షులు చిన్నరెడ్డి యాదవ్, మాజీ ఎంపీటీసీ నారా ప్రభాకర్ నాయుడుతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అవినీతి కారణంగా విద్యుత్తు వినియోగదారులపై రూ.57వేల కోట్ల భారాన్ని మోపుతున్నారని తెలిపారు. క్విడ్ ప్రోకో కారణంగానే ప్రభుత్వ విద్యుత్తు సంస్థల్లో వాటి సామర్థ్యం మేరకే విద్యుత్తు ఉత్పత్తి చేయడం లేదని ఆయన ఆరోపించారు. జగన్ బినామీ ప్రైవేటు విద్యుత్తు సంస్థల వద్ద కమీషన్ల కోసం అధిక రేట్లకు విద్యుత్తు కొనుగోలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. కమీషన్ల కోసం కృత్రిమ కొరత సృష్టిస్తూ బమిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు రూ.12 కోట్లకు పైగా ఖర్చు చేశారని ఆయన తెలిపారు. అవినాష్‌రెడ్డి బినామీ కంపెనీ శిరిసీ సాయి ఎల్కక్ట్రికల్స్ వద్ద రూ.60వేల దర ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను రూ.1.30 లక్షలకు ఎందుకు కొంటున్నారని ప్రశ్నించారు. రైతులు ప్రజలు విద్యుత్తు కోతల వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఇతర రాష్ట్రాలకు విద్యుత్తు అమ్మే స్థాయికి ఎదిగామని నాడు కరెంటు కోతలు కూడా లేవని ధరలు కూడా ఏనాడు పెంచింది లేదని తెలిపారు. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రజలు అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్తు ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి, భయారెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు మునాఫ్, రాళ్లపల్లి వేణుగోపాల్ నాయుడు, రోహన్, టీఎన్ఎస్ఎఫ్ సాయికుమార్, మదిపట్ల వెంకటరమణ, నాగార్జునరెడ్డి, హరి, సురేంద్ర యూత్ అధ్యక్షుడు హరి యాదవ్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాలకు వేంపల్లె విద్యార్థిని ఎంపిక

**వేంపల్లె, మే 23, ప్రభాతవార్త ః**



జగనన్న ఆణిముత్యాలకు వేంపల్లె ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల విద్యార్థిని షేక్ సమీరా ఎంపికయ్యారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 948మార్కులు సాధించి ఈమె ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కె.ఎస్.హబీబుల్లా మాట్లాడుతూ ఈనెల 25న పులివెందులలోని అహోబిళాపురంలో ఉన్నత పాఠశాలలో విద్యార్థిని తల్లిదండ్రులను కూడా అధికారులు సత్కరిస్తారన్నారు. అలాగే ఈ విద్యార్థినికి రూ.15వేలు నగదు బహుమతి అందిస్తారని ప్రిన్సిపల్ తెలిపారు.

## ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వాలంటీర్లు

**లక్కిరెడ్డిపల్లె, మే 23, ప్రభాతవార్త:**



గ్రామ వార్డు సచివాలయం వాలంటీర్ల సేవలను గుర్తించి ప్రతి ఏడాది సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డుల పురస్కారాలతో వాలంటీర్లను సత్కరించి నగదు బదిలీ అందించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం కోనంపేట గ్రామ సచివాలయం వద్ద సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, వైకాపా నాయకులు పురుషోత్తం, అలీ బాషా, కార్తీక్‌లు వాలంటీర్లతో కలిసి ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ వాలంటీర్ల వ్యవస్థ తీసుకొచ్చి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందే విధంగా చూస్తున్నారని నవరత్న పథకాలతో ప్రతి ఇంటా వెలుగులు నింపుతున్నారని వాలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శమన్నారు. వాలంటీర్లు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. సీఎం ప్రతి ఏడాది కూడా ఉగాది సందర్భంగా వాలంటీర్లను గౌరవిస్తూ వారికి ఈ ప్రతిభా పురస్కారాలు అందించడం చాలా సంతోషించదగ్గ విషయమని ఈ ప్రోత్సాహంతో వాలంటీర్లు మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో సీఎంకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డికి ప్రజలు ఎంతో అండగా ఉండాలని అదే విధంగా వాలంటీర్లు కూడా ఉత్సాహంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు సభాపతి, రెడ్డిబాషా, నాగేంద్ర, షబీనా, శ్రీలత పాల్గొన్నారు.

## ఎంపీ వైఎస్ అవినాష్‌ను తులసిరెడ్డి విమర్శిండం హాస్యాస్పదం

**వేంపల్లె, మే 23, ప్రభాతవార్త ః**



కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని నామినేటెడ్ పదవుల తులసిరెడ్డి విమర్శించడం హాస్యాస్పదం అని వేంపల్లె వైస్ ఎంపీపీ బాబాషరీఫ్, ఎంపీటీసీ రహంతుల్లా ఖాన్, కత్తులూరు విశ్వనాథ్‌లు పేర్కొన్నారు. వేంపల్లెలో మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడారు. వివేకానందరెడ్డి హత్యకేసులో అవి నాష్‌రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని, అందుకే ఆయన ధైర్యంగా ఉన్నారని వారు అన్నారు. ఈ విషయం మొత్తం కోర్టులో ఉందని, దాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడాలని, సీబీఐ వారికి తులసిరెడ్డి సలహాదారుని వ్యవహరించడం ఏమిటని వారు ప్రశ్నించారు. ప్రజాకోర్టులో కడిగిన ఆణిముత్యంలా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బయటకు వస్తారన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో రోగులకు హెల్పింగ్‌హ్యాండ్స్ భోజన సౌకర్యం



**రాజంపేట అర్బన్, మే 23 ప్రభాతవార్త**

రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వం ఇన్ పేషంట్లకు కల్పించే భోజన సౌకర్యాల ఏర్పాట్లు నిలిచిపో వడంతో హెల్పింగ్‌హ్యాండ్స్ సంస్థ ముందుకు వచ్చింది. 10 రోజుల పాటు హెల్పిం గ్‌హ్యాండ్స్ ద్వారా రోగులకు భోజన ఏర్పాటు చేస్తామని ముందుకు వచ్చింది. ఈ మేరకు హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షుడు పలుకూరి వెంకటరమణ ఆధ్వర్యంలో మొదటిరోజు మంగళవారం 30 మందికి భోజన ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, హెల్పింగ్‌హ్యాండ్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చదువు పట్ల ఆసక్తి చూపాలి

**దువ్వూరు, మే 23, ప్రభాతవార్త:**



పాఠశాలలో చదివే విద్యార్థులు తమ చదువుల పట్ల ఆసక్తి చూపాలని గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మంగళవారం దువ్వూరుగ్రంథాలయంలో పాఠశాలల విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలలో భాగంగా వివిధ కార్యక్రమాల్లో అవగాహన కల్పించారు. చదువుతో పాటు ఆటల్లో కూడా పాల్గొనాలని తద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. విద్యార్థులకు చదవడం, రాయడం, కథలు వంటి వాటిని నేర్పించారు.

# దాతల సేవలు అభినందనీయం

**– ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు**



**బద్వేలు అర్బన్, మే 23 ప్రభాతవార్త :**

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గత రెండు నెలలుగా ప్రతి రోజూ మధ్యాహ్న సమయంలో దాతల సహకారంతో ప్రజలకు మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టడం సంతోషకరం అని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, తుమ్మలపెంట సురేష్ బాబు, మదళ్ళపల్లె నాగరాజాతో పాటు పలువురు అన్నారు. మంగళవారం శ్రీరస్తు షాపింగ్ మాల్ యజమాని తుమ్మలపెంట వెంకట సుబ్బయ్య, సుజాత కుటుంబ సభ్యుల సహకారంతో మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద సుమారు 500 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, తుమ్మలపెంట సురేష్ బాబు మాట్లాడుతూ రోజు రోజుకూ అధికంగా పెరుగుతున్న ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో పట్టణానికి వివిధ రకాల పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహార్తిని తీర్చుటకు ప్రతి రోజూ దాతల సహకారంతో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరం అన్నారు. తుమ్మలపెంట సుబ్బయ్య కుటుంబ సభ్యులు సహృదయంతో ముందుకొచ్చి మజ్జిగ వితరణ నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ అనుమలశెట్టి సిద్దయ్య, ట్రెజరర్ పెసల సుధాకర్, ఉరిమి నాగేంద్ర, కె.నాగేంద్ర, నేలపాటి బాబు, చెక్కా అనిల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**రాయచోటి టౌన్, మే 23ప్రభాతవార్త:**



రాయచోటి పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి ఆధ్వర్యంలో సోమలరాజు రాజేంద్ర రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె శిల్ప అల్లుడు చంద్రశేఖర్ రాజు పేదలకు అన్నదానం చేశారు. మంగళవారం రాయచోటి పట్టణం మదనపల్లి రోడ్డు చిత్తూరు రోడ్డు పరిసర ప్రాంతాల్లోని గుడిసెల్లో ఉన్న నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్, ఉపాధ్యక్షుడు హరీష్ చంద్, భానుప్రకాష్, ప్రభావతమ్మ, త్రివిక్రమ రాజు, మనోజ్‌కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెసలవాళ్లపల్లెలో ఫ్యామిలీ డాక్టర్



**పెండ్లిమర్రి, మే 23, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పెసలవాళ్లపల్లె గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీసియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.ఖాదర్‌వలీ సందర్శించారు. అక్కడ గర్భవతులను, బాలింతలను మరియు టీబీ మరియు టీబీ లెప్రసీ, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మందులను సమయానికి అందుతున్నాయా అని విచారించారు. మంచి పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డా.ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెయ్యదూడల ఉత్పత్తి పథకాన్ని పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలి

**డాక్టర్ జి.రమేష్**

**రాజంపేట అర్బన్, మే 23 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం పాడిరై తుల కోసం కల్పిస్తున్న పథకా లను సద్వినియోగం చేసుకోవా లని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఆర్.మాధవరెడ్డి, కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ జి.రమేష్‌లు కోరారు. మంగళవారం రాజంపేట పశుసంవర్ధకశాఖ కార్యాలయం లో కృత్రిమ గర్భదారణ నిపుణులకు ప్రభుత్వం అందించిన నగదు ప్రోత్సాహకాల ను డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఆరిఫ్, పశువైద్యశాల సంచాలకులు డాక్టర్ కె.ప్రతాప్‌తో కలిసి 12.60 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృత్రిమ గర్భదారణ లక్ష్యాలను సాధించి జిల్లాలో ప్రథమస్థానంలో ఉంచాలని కోరారు. రాజంపేట పశుసంవర్ధకశాఖ డిడి డాక్టర్ ఎండి అబ్దుల్ ఆరిఫ్ మాట్లాడుతూ కృత్రిమ గర్భదారణ కార్యక్రమం పాడిరైతులకు, పశుసంవర్ధకశాఖ కు పటిష్టపరిచే మకుటం లాంటిదన్నారు. విజయవంతంగా అమలు చేసేందుకు పశువైద్యులంతా కృషి చేయాలని కోరారు. ప్రాంతీయ పశువైద్యశాల ఎడి డాక్టర్ కె.ప్రతాప్ మాట్లాడుతూ నగదు ప్రోత్సాహకాలు ఇవ్వడం గోపాలమిత్రలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు బి.శివరామి రెడ్డి, కె.భాగ్యవతి, చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

# కథా విజేత విశ్వనాథ రెడ్డికి నివాళి

**బద్వేలు, మే 23 ప్రభాతవార్త :**



కథా సాహిత్యంలో ఉన్నత శిఖరానికి చేరిన కథా సాహిత్య నాయకుడిగా ఎదిగిన విశ్వనాథరెడ్డి లేని లోటు తీర్చలేనిదని విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు విద్వాన్ డా॥ గానుగపెట హనుమంతరావు అన్నారు. కడపలో ఉన్న కేతి విశ్వనాథ్‌రెడ్డి అకాల మరణం తీరని లోటు అని భావిస్తూ వారికి ఘనంగా నివాళులర్పించారు. వీరితో పాటు పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి రామమూర్తి నాయుడు, వెంకటేశ్వరాచారి, శంకరయ్య, నారాయణ, లక్ష్మయ్య, నాగ మల్లన్న, రాయుడు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. విశ్వనాథ రెడ్డి సాహిత్య కృషి చేయడమే కాకుండా గొప్ప ప్రసంగాలు చేసేవారని పేర్కొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన శ్రీవారి బ్రహ్మోత్సవాలు



**బద్వేలు అర్బన్, మే 23 ప్రభాతవార్త :**

పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుండి 28వ తారీఖు వరకు ఘనంగా నిర్వహించనున్నారు. 23వ తారీఖు మంగళవారం ఉదయం ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామి రెడ్డి, ఈవో శివయ్య ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండి నవకళిక స్వప్నం అభిషేకం, సాయంత్రం విశ్వకేశ ఆరాధన, పుణ్యాఃవచనం, రక్షాబంధనం, మృత్యుంగ్రహణం, అంకురార్పణ, వాస్తు హోమంతో పాటు పలు రకాల విశేష పూజలను అంగరంగ వైభవంగా ప్రత్యేక బ్యాండు మేళ తాళాల మధ్య శాస్రోక్తంగా ప్రారంభించారు. సాయంత్రం ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామి రెడ్డి పుట్టమన్నుతో బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా తెల్లవారుజాము నుండే భక్తాదులందరూ స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. బ్రహ్మోత్సవాలలో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ట్రస్ట్‌బోర్డు కమిటీ సభ్యులు మరియు దేవాదాయ శాఖ సిబ్బంది ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో చిన్ని సురేష్, జయరామి రెడ్డి, చెంచురత్నం, బిజ్జం రమణా రెడ్డి, ఆలయ సిబ్బంది సాంబయ్య, రాజు, ఆలయ పూజారి రమేష్ శర్మ పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాల అవార్డులు ప్రధానం వాయిదా

**– ఎంఈవో నాగయ్య**

**బద్వేలు అర్బన్, మే 23 ప్రభాతవార్త :**

10వ తరగతి మరియు ఇంటర్మీడియేట్‌లో నియోజకవర్గ స్థాయిలో 1,2,3 ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమతి మరియు మెమెంటోలను ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ చేతుల మీదుగా ప్రధానం చేసే జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు వాయిదా వేయడం జరిగిందని మండల విద్యా శాఖ అధికారి లంకమల్ల నాగయ్య తెలిపారు. ఈ సందర్భంగా వార్త విలేకరితో ఎంఈవో నాగయ్య మాట్లాడుతూ ఈ నెల 25వ తారీఖున రాచపూడి నాగభూషణం కళ్యాణ మండపంలో జరగబోవు జగనన్న ఆణిముత్యాలు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం విద్యా శాఖ అధికారుల ఆదేశాల మేరకు వాయిదా వేయడం జరిగిందని, మరళా కార్యక్రమం నిర్వహింతే తేదీని ప్రకటించడం జరుగుతుందని వారు తెలిపారు. విషయాన్ని నాయకులు, అధికారులందరూ గమనించి సహకరించాలని కోరారు.

## నేడు మండలంలో విద్యుత్తుకు అంతరాయం

**నందలూరు, మే 23 ప్రభాతవార్త**

నందలూరు మండలంలో బుధవారం ఉదయం 6 గంటల నుండి 10.30 గంటల వరకు (కరెంట్) విద్యుత్తు సరఫరా అంతరాయం ఉంటుందని ఒంటిమిట్ట డిఇఇ మురళీధర్‌రెడ్డి తెలిపారు. ఒంటిమిట్టలోని 132కెవి ఎస్ఎస్ మరమ్మతుల కారణంగా విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నారని, మండలంలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాని ఆయన కోరారు.

## అసైన్‌మెంట్ కమిటీలో దళితులకు న్యాయం చేయాలి

**– ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించిన దళిత సంఘాల నాయకులు**

**బద్వేలు అర్బన్, మే 23 ప్రభాతవార్త :**



బద్వేలు నియోజకవర్గంలో జరగబోయే అసైన్‌మెంట్ కమిటీలో రిజిష్టర్ దళిత సంఘ నాయకులకు అవకాశం కల్పించాలని మంగళవారం ఆర్డీవో ఆకుల వెంకట రమణకు దళిత సంఘం నాయకులు, పూలే, అంబేద్కర్ రాజ్యాధికారి సమితి కో ఆర్డినేటర్ పిచ్చయ్య, మహా మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి, జిల్లా కార్యవర్గ కార్యదర్శి పడిగె వెంకట రమణ, మండల అధ్యక్షులు నాగిపోగు ప్రసాద్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలు తాలూకాలో దళితులకు చెందిన భూములు, ఇళ్ళ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయని, వాటిని పరిష్కరించేందుకు దళిత సంఘ నాయకులకు అవకాశం కల్పించాలని, దళితుల భూములు అసైన్‌మెంట కమిటీలో పెట్టి న్యాయం చేసే విధంగా కృషి చేయాలని ఆర్డీవోను కోరారు. ఈ మేరకు ఆర్డీవో స్పందిస్తూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

## నేడు చిట్వేలిలో మండల సర్వసభ్య సమావేశం

**చిట్వేలి, మే 23 ప్రభాతవార్త**

చిట్వేలిలో ఎంపిపి చంద్ర ఆధ్వర్యంలో ఎంపిడిఓ సభాభవనంలో బుధవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడిఓ మోహన్ పత్రికా ప్రకటనలో తెలిపారు. జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు. మండలస్థాయి అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలతో సమావేశానికి హాజరు కావాలని ఎంపిడిఓ తెలిపారు.

# కోతలు లేని కరెంట్ ఇవ్వాలి

**- పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి**

**- రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా**

**రాయచోటి టౌన్, మే 23ప్రభాతవార్త:**



కోతల్లేని కలెక్టర్ ఇవ్వాలని పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని రాష్ట్ర టిడిపి కార్యదర్శి, కుప్పం నియో జకవర్గం పరిశీలకులు గాజుల ఖాదర్‌బాషా డిమాండ్ చేశారు. మంగళవారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 73 ఏళ్ల రాష్ట్ర చరిత్రలో మన రాష్ట్రాన్ని పరిపాలించిన 20 మంది ముఖ్యమం త్రులు 7 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఒక్క చంద్రబాబునాయుడు మాత్రమే 15 వేల మెగా యూనిట్ల ఉత్పత్తి చేశారన్నారు. ఈ జగన్ ప్రభుత్వం అవినీతిపైన, ఒప్పందాలపైన విచారణ సంఘం ఏర్పాటు చేయాలని పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని, కోతల లేని కరెంట్ ఇవ్వాలని, అవినీతి కోసం మోటర్లకు పెడుతున్న మీటర్లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నేడు నంద్యాలంపేట-2లో గడప గడప కార్యక్రమం

**మైదుకూరు, మే 23, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మైదుకూరు మండల పరిధిలోని నంద్యాలం పేట -2 సచివాలయం పరిధిలోని కొత్త విపురాపురం - జెఆర్ నగర్ - గాంధీ నగర్ - వరదాయపల్లిలో జరుగు కార్యక్రమం లో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పాల్గొంటారని ఎమ్మెల్యే పి.ఏ.రమణా రెడ్డి తెలిపారు. కావున మైదుకూరు గ్రామీణ మండల పరిధి లోని వైఎస్ఆర్‌సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొనవలసినదిగా కోరారు.

# ఎన్నడూలేని సంక్షేమం జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యం

**గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల**



**చిట్వేలి, మే 23 ప్రభాతవార్త**

మునుపెన్నడూ లేనివిధంగా అర్హులందరికి పలురకాల సంక్షేమ ఫలాలను తమ ఇంటివద్దకే అందిస్తూ గ్రామాల్లో సచివాలయ వ్యవస్థను స్థాపించి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిట్వేలి సచివాలయం-1 పరిధిలోని బ్రాహ్మణ వీధిలో గ్రామ ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులను పలుకరిస్తూ సంక్షేమ ఫలాలపై వారి అభిప్రాయాన్ని, వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదుపరి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవిని చేపట్టి 4సంవత్సరాలు పూర్తయినందున బ్రాహ్మణవీధిలోని ఆంజనేయ స్వామి దేవాలయానికి వెళ్లి స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చంద్ర, ఎల్‌వి మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, మలిశెట్టి వెంకటరమణ, సుధాకర్‌రాజు, బాలు, నరసింహులు హజరత్‌రెడ్డి, నవీన్, సుబ్రమణ్యం, తహశిల్దార్ మురళీకృష్ణ, ఎంపిడిఓ మోహన్, పంచాయతి విస్తరణాధికారి రమణ, ఎస్ఐ సుభాస్ చంద్రబోస్ తదితర అధికారులు, సచివాలయ సిబ్బంది, ఎంపిటిసిలు, వాలంటీర్‌లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

**రామాపురం, మే 22ప్రభాతవార్త:**



విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని విద్యుత్ కోతలు ఎత్తివేయాలని రామాపురం మండల తెలు గుదేశం పార్టీ మండల శాఖ అ ధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ రామకృష్ణ గౌడ్, రా మాపురం మండల తెలుగు యు వత అధ్యక్షుడు నాగభూషణ్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం రామాపురం విద్యుత్ ఉపకేంద్రం వద్ద నిరసన తెలియజేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాయ చోటి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అంతా ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్య రైతులకు ఇబ్బందుల కు గురి చేస్తుందన్నారు. వేసవికాలంలో రాత్రివేళ విద్యుత్ కోతలు విధించి ప్రజ లకు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రైతులు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటర్లకు మీటర్లు ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పుడున్న పాత పద్ధతిని అమలుపరిచి పాత ఛార్జీలనే కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నరేంద్రకుమార్ రెడ్డి, మహబూబ్‌బాషా, బాలయ్య, వెంకటరమణ, సుభాన్‌బాషా, సుబ్బరాయుడు, గణపతి, బిసిసెల్ కార్యదర్శి భవనం వెంకటరా మిరెడ్డి, జయరామిరెడ్డి,













